Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

శుక్రవారం, 20 సెప్టెంబర్ 2024 | విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 97 | పేజీలు : 12 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



రేణిగుంట విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్‌కు స్వాగతం పలుతుకుతున్న కలెక్టర్ డా.వెంకటేశ్వర్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

# ఇంటింటికీ.. 'ఇది మంచి ప్రభుత్వం'

## టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

- వంద రోజుల పాలన.. వెయ్యి అడుగులు ముందుకు
- నేటి నుంచి 26 వరకు కూటమి ప్రజాప్రతినిధులు ప్రజల్లో ఉండాలి
- దీపావళి పండుగ కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్
- వైసీపీ ఐదేళ్ల పాలనలో అస్తవ్యస్థంగా ఆర్థిక వ్యవస్థ
- కూటమి ప్రభుత్వంలో అన్నింటినీ చక్కదిద్దుతున్నాం
- టీడీపీ, జనసేన, బీజేపీ కలయిక శాశ్వతంగా ఉండాలి

**అమరావతి-సూర్య వాస్తవం**

'కేంద్రం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కావొస్తోంది...ఈ వంద రోజుల్లో పాలనాపరంగా 1000 అడుగులు ముందుకు వేశాం. ఈనెల 20వ తేదీ నుండి 26 వరకు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం ద్వారా ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే వాటిని ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలి. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తే పాలన ఎలా ఉంటుందో ఈ 100 రోజులు ఒక ఉదాహరణ. ప్రజాప్రతి నిధులంతా నెలకు పది రోజుల పాటు ప్రజల్లో ఉండాలి' అని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్



లో టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరితో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' అనే పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం కూటమి ప్రజాప్రతినిధులను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు.

**వైసీపీ హయాంలో రాష్ట్రంలో భయంకర పరిస్థితులు**

'వైసీపీ పాలనలో రాష్ట్రంలో భయంకర పరిస్థితులు నెలకొన్నాయి. నన్ను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. పరామర్శకు పవన్ కళ్యాణ్ రాకుండా బుక్ చేసుకున్న విమానాన్ని రద్దు చేశారు. రోడ్డు మార్గాన వస్తుంటే నందిగామలో అడ్డుకోవడంతో రోడ్డుపై పడుకుని ధర్నా చేశారు. సాధారణంగా షూటింగ్‌లో చేయాల్సినవి...నిజ

- మిగతా 2లో..

## ఎన్డీయే మిత్రపక్షాలు సమాజాన్ని అణచివేస్తున్నాయి



**పాట్నా-సూర్య వాస్తవం**

బీహార్‌లోని నవాడా జిల్లాలో దుండగులు దళితుల ఇళ్లకు నిప్పుపెట్టారు. ఈ ఘటనపై కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ స్పందించారు. ఎన్డీయే మిత్రపక్షాలు సమాజాన్ని అణచివేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఇళ్లు, ఆస్తులను కోల్పోయిన దళిత కుటుంబాల రోదనలు.. భీకర కాల్పుల ప్రతిధ్వనులు కూడా నిద్రపోతున్న బీహార్ ప్రభుత్వాన్ని మేల్కొల్పడంలో విజయవంతం కాలేదు' అని రాహుల్ మండిపడ్డారు. కాగా దళితులను భయపెట్టే అరాచకవాదులకు ఎన్డీయే ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇలాంటి సంఘటనలపై ప్రధాని మోడీ మౌనం వహించడం పెద్ద కుట్రకు ఆమోద ముద్ర వేయడమేనని అన్నారు. అవమానకర నేరానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పించడంతోపాటు వారికి పూర్తి న్యాయం చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. మరోవైపు బీహార్ మాజీ డిప్యూటీ సీఎం, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఈ సంఘటనపై స్పందించారు. దళితులపై అఘాయిత్యాలను సహించేది లేదన్నారు. సీఎం నితీశ్ కుమార్ నిద్ర నుంచి మేల్కొని మౌనాన్ని వీడాలని అన్నారు.
'బీహార్‌లో మూడో అతిపెద్ద పార్టీకి చెందిన

- మిగతా 2లో..

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు

**తిరుపతి-సూర్యవాస్తవం**

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో తగినంత పార్కింగ్ లేకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులను నివారించడానికి, ముఖ్యంగా అక్టోబర్ 8న గరుడసేవ రోజున భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్ట్యా ఆర్టీసీ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. టీటీడీ పరిపాలన భవనంలో గురువారం ఈవో జె శ్యామలరావు, జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు ఇతర శాఖలతో భద్రత మరియు రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి సమీక్షా సమావేశం నిర్వహించారు. గత రెండేళ్లుగా తిరుమలలో వాహనాల రాకపోకలు పెరగడంతో వాహనాలకు పార్కింగ్ స్థలాల కొరత తీవ్రంగా ఉందన్నారు. తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి, గరుడ సేవ రోజున భక్తులను తిరుమలకు తరలించడానికి ఏపిఎస్‌ఆర్టీసీ తగిన సంఖ్యలో బస్సులను నడపాలన్నారు. అలిపిరి లింక్ బస్టాండ్, మున్సిపల్ గ్రౌండ్స్, వినాయక నగర్



క్వార్టర్స్‌లో ద్విచక్ర వాహనాలు, భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో ప్రైవేట్ జీపులు, కార్లు సహా అన్ని నాలుగు చక్రాల వాహనాలు, ఎస్వీ జూ పక్కనే ఉన్న దేవలోక్‌లో ప్రైవేట్ బస్సుల కొరకు పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా చిన్నారులు తప్పిపోకుండా చైల్డ్ ట్యాగింగ్, లగేజీ సెంటర్‌ను ప్రస్తుతం ఉన్న కామన్ కమాండ్ సెంటర్ పాయింట్ నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు సేవా సదన్ 1, 2 ఎదురుగా మార్చడం జరిగిందన్నారు. అన్నప్రసాదం పంపిణీతో పాటు అన్నప్రసాదాన్ని గ్యాలరీలకు తరలించే వాహనాల రూట్ మ్యాప్ రూపొందించడంతో సహా ఇతర ముఖ్యమైన

- మిగతా 2లో..

## ఏడు గ్యారంటీలు

### హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ



**చండీగఢ్-సూర్య వాస్తవం**

హర్యానా అసెంబ్లీ ఎన్నికలు వచ్చేనెలలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఏడు హామీలను ప్రకటించింది. ఈ హామీల్లో ఎంఎస్‌పీకి మద్దతు ధర, కులగణన సర్వే కూడా ఉన్నాయి. మంగళవారం ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో ఏడు హామీలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఖర్గేతో పాటు, కాంగ్రెస్ హర్యానా చీఫ్ ఉదరు భాన్, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, హర్యానా ఎన్నికల ఏఐసీసీ పరిశీలకులు అశోక్‌గెహ్లాట్, అజరు మాకెన్, ప్రతాప్‌సింగ్ బజ్వాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. 'ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రటించిన ఈ హామీలకు 'సాత్ వాదే, పక్కే ఇరాదే' అనే పేరుపెట్టాం. మేము ప్రకటించిన ఈ హామీలను కచ్చితంగా అమలు చేస్తాం. అందుకే ఈ హామీలకు ఈ పేరు పెట్టాం' అని ఆయన అన్నారు. కాగా, మహిళా సాధికారిత కింద గ్యాస్ సిలిండర్ రూ. 500లకే కాంగ్రెస్ ఇవ్వనుంది. ప్రతినెలా 18-60 ఏండ్ల లోపు ఉన్న మహిళలందరికీ రూ. 2000 ఇస్తామని ఆ పార్టీ వాగ్దానం చేసింది. - సామాజిక

- మిగతా 2లో..

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఏపీ అభివృద్ధే లక్ష్యం

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్





**అమరావతి-సూర్యవాస్తవం**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047లో భాగంగా అభివద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించి నవంబరు 1వ తేదీన ఆవిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు.స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూప కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలక్టర్లు, వివిధ శాఖాధిపతులు, కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఏడాదికి 15శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాధ్ర ఏ2047 విజన్ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిద్దడంతో పాటు 43 వేల డాలర్లకు పైగా

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## జానీ మాస్టర్‌పై పోక్సో కేసు నమోదు

**గండిపేట్-సూర్య వాస్తవం**

ప్రముఖ డ్యాన్సర్ జానీ మాస్టర్‌పై నార్సింగి పోలీసులు బుధవారం పోక్సో కేసు నమోదు చేశారు. తనపై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని మహిళా కొరియోగ్రాఫర్ రాయదుర్గంలో ఫిర్యాదు చేయగా అక్కడ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు కేసును నార్సింగి పీఎస్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. అయితే జానీ మాస్టర్ తనను గతంలో సాంగ్ కొరియోగ్రఫీ కోసం ముంబయికి తీసుకెళ్లారని, అక్కడ హొటల్‌లో తనపై లైంగికదాడికి పాల్పడ్డారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఆ సమయంలో తాను మైనర్‌నని



తెలిపింది. అలాగే హైదరా బాద్‌లోనూ, ఇతర అవుట్ డోర్ షూటింగ్స్ సమయా ల్లోనూ తనపై లైంగికదాడికి పాల్పడినట్టు యువతి తెలిపింది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని జానీ మాస్టర్ బెదిరించారని ఆరోపించింది.

## హోంమంత్రి అనితను కలిసిన నటి కాదంబరి జెత్వానీ

**అమరావతి-వాస్తవం:**

ముంబయి నటి కాదంబరి జెత్వానీ ఇవాళ విజయవాడలో ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనితను కలిశారు. అనంతరం ఆమె తన న్యాయ వాదితో కలిసి మీడియాతో మాట్లాడారు. హెూంమంత్రి అనితతో తన కష్టాలు చెప్పుకున్నానని జెత్వానీ వెల్లడించారు. గతంలో పోలీసులు తనతో వ్యవహరించిన తీరును వివరించానని, కేసు విచారణ వేగవంతం చేయాలని కోరానని తెలిపారు.



## ఎన్డీయే మిత్రపక్షాలు సమాజాన్ని అణచివేస్తున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నెలల తరబడి మాట్లాడటం మానేశారు. బీహార్‌పై కానీ, నేరగాళ్లపై కానీ ఎన్డీయేకు పట్టింపు లేదు' అని ఎక్స్‌లో మండిపడ్డారు. ఈ ఘటనపై బీఎస్పీ అధినేత్రి మాయావతి కూడా ఈ సంఘటనపై స్పందించారు. బీహార్ ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితుల పునరావాసానికి ఆర్థిక సాయం చేయాలని ఆమె కోరారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

అంశాలను చర్చిం చారు. నాలుగు మాడ వీధులలో ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరణ, యాత్రికుల కొరకు మరిన్ని మే ఐ హెల్ప్ యూ సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇంకా సాంస్కృతిక బృందాలు, సిమ్స్, రుయా, బర్డ్ నుండి అదనపు వైద్యులు, పారామెడికల్ సిబ్బందిని నియమించడం, తిరుమలలో మెరుగైన పారిశుద్ధ్య పనులు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో తిరుపతిలో కూడా పారిశుద్ధ్య పనుల విస్తృత ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, టిటిడిలోని వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం నుండి ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం చెంగల్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏడు గ్యారంటీలు

(మొదటి పేజీ తరువాయి)

భద్రతను బలోపేతం చేయడానికి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ప్రతినెలా రూ.6 వేలు –అలాగే ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది.

- 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.
- 25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స.
- రైతుల సంక్షేమం కోసం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కి చట్టపరమైన హామీ.
- కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కులగణనలో సర్వేలో క్రిమీ లేయర్ పరిమితిని రూ.6 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చారు.
- హర్యానా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5వ తేదీన ఒక దశలో పోలింగ్ జరగనుండగా, 8వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి. 90 అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్, బీజేపీ, జేజేపీ పార్టీల మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది.

## పుంగనూరుకు దూరంగా పెద్దిరెడ్డి

తిరుపతి-సూర్య వాస్తవం





చిత్తూరు జిల్లా పాలిటిక్స్ లో పెద్దాయనగా పుంగనూరులో పెద్దిరెడ్డికి ఇంపార్టెన్స్ ఉన్నా.. 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో అక్కడ సీన్ రివర్స్ అయ్యింది. పెద్దిరెడ్డి ఫ్యామిలీకి తిరుగులేని పుంగనూరులో ఇప్పుడు పర్యటించాలంటేనే పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. పెద్దిరెడ్డితో పాటు, తమ్ముడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, కొడుకు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఇలా ముగ్గురూ ఫ్యామిలీ మెంబెర్స్ గెలిచినా ఆ ఫ్యామిలీకి ఇప్పుడు అక్కడ చుక్కెదురవుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పుంగనూరులో పెద్దిరెడ్డి ఫ్యామిలీ పర్యటించాలంటే భారీ పోలీసు బందుబస్తు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యుడుగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు స్థానిక ప్రజాప్రతినిధులుగా ఉన్నా ఆ నియోజకవర్గంలో వారి పర్యటన సాఫీగా సాగని పరిస్థితి ఏర్పడింది. నియోజకవర్గాల పునర్విభజన అంశం పుంగనూరు పాలిటిక్స్ లో కొత్త అంశాన్ని తెరమీదికి తెచ్చింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత మండలం సదుం జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో పుంగనూరు నుంచి విడిపోతుందన్న ప్రచారం జరుగుతోంది. దీంతో పెద్దిరెడ్డి ఇక పుంగనూరుకు దూరం అవుతారంటూ చర్చ నడుస్తోంది. పెద్దిరెడ్డి వర్గంపై ప్రభావం చూపేలా జరుగుతున్న ఈ ప్రచారం వైసీపీ కేడర్ లో గందరగోళానికి కారణం అయ్యింది. ఈ నేపథ్యంలోనే పుంగనూరులో పర్యటించడమే పెద్దిరెడ్డి ఫ్యామిలీకి ఇబ్బందికరంగా మారడం, పుంగనూరుకు ప్రస్తుతం పెద్దిరెడ్డి కూడా దూరంగా ఉండటం కేడర్ కు ఇబ్బందిగా మారింది. దీంతో ప్రచారం వాస్తవమని క్యాడర్ నమ్ముతున్న పరిస్థితుల్లో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పర్యటన, చేస్తున్న కామెంట్స్ ఆసక్తికరంగా మారాయి..భారీ భద్రత మధ్య పుంగనూరు నియోజకవర్గంలో రోజుకో మండలాన్ని చుట్టేస్తున్న ఎంపీ మిథున్ పుంగనూరు కన్నతల్లి లాంటిదని, పుంగనూరును వదిలి వెళ్ళమని కేడర్ కు హామీ ఇస్తూ వస్తున్నారు. పుకార్లను నమ్మొద్దని, పునర్విభజన జరిగితే పుంగనూరు నుంచి ఎమ్మెల్యేగా తానే పోటీ చేస్తానంటూ ప్రకటన చేయాల్సి వచ్చింది. ఇలా ఎంపీ ఇస్తున్న భరోసా ఇప్పుడు పుంగనూరు పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది. 2009 నుంచి వరుసగా గెలుస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గాల పునర్విభజన జరిగితే పుంగనూరును నిజంగానే వీడుతారా..? రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఉన్న పుంగనూరు నుంచి ప్రస్తుతం ఎంపీగా కొనసాగుతున్న పెద్దిరెడ్డి మిథున్ వారసుడిగా పుంగనూరు ఎమ్మెల్యేగా పోటీ చేస్తారా..? లేదంటే పెద్దిరెడ్డి వారసుడిగా మరొకరు బరిలో ఉంటారా..? అన్నదే హాట్ టాపిక్ అయింది. సొంత మండలం సదుం పుంగనూరు నుంచి విడిపోయినా తిరిగి పెద్దిరెడ్డినే పుంగనూరు నుంచి పోటీ చేస్తారా..? అన్న దానిపై స్పష్టత లేకపోగా పునర్విభజన అంశం మాత్రం పుంగనూరు పాలిటిక్స్ లో ఆసక్తికర రాజకీయ అంశంగా మారిపోయింది.

# ఇంటింటికీ 'ఇది మంచి ప్రభుత్వం'..!

(మొదటి పేజీ తరువాయి)

జీవితంలో కూడా చేసి పోరాట యోధునిగా పవన్ కళ్యాణ్ నిలిచారు. రాజకీయాల్లోకి పవన్ ఒక ఆశయంతో వచ్చారు. 2014లో టీడీపీ, బీజేపీ పొత్తుపెట్టుకున్న సమయంలో ఓట్లు చీలకుండా ఉండేందుకు పోటీ చేయకుండా అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. రాజమండ్రి జైల్లో నన్ను కలిసి వచ్చిన అనంతరం రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. ప్రజలు గెలవాలి...రాష్ట్రాన్ని పునర్నిర్మించాలని నిర్ణయించుకున్నాం. సీట్లు సర్దుబాటుతో పాటు ఇతర అంశాల్లో కూడా ఎక్కడా చిన్న సమస్య రాకుండా చూసుకున్నాం. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని ఆలోచించా ం. మోదీ 3వ సారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకుంది. కేంద్రంలో మనం అనుకున్న ప్రభుత్వం రాకుండా ఉంటే వెంటిలైటర్ పై ఉన్న రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి కష్టంగా ఉండేది.' అని చంద్రబాబు అన్నారు.



#### మూడు పార్టీల ఆలోచనలు భిన్నంగా ఉన్నా..ధ్యేయం రాష్ట్రాభివృద్ధే

'వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఎన్నో అవకతవకలకు పాల్పడింది. ఖర్చు పెట్టిన డబ్బుకు లెక్కలు చూపలేదు. కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లించారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నాం. మనల్ని ప్రజలు గెలిపించారు...చాలా ఆశలు పెట్టుకున్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లు సాధించడం నా రాజకీయ జీవిత చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. 1994లో కూడా ఇంత మెజారిటీ రాలేదు. మూడు పార్టీలు అనుసరించిన విధానమే ఈ ఘన విజయానికి కారణం. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ వారు మెచ్చుకునేలా మన నడవడిక ఉండాలి. మూడు పార్టీలలో విభిన్న ఆలోచనలు ఉన్నా రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం. ఈ కలయిక శాశ్వతంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా. 100 రోజుల పాలనలో మన ప్రభుత్వం ఏం చేసింది...ఏం చేయబోతోందో కూడా ప్రజలకు వివరించాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించాలి. మన ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కలిగించాలి.' అని చంద్రబాబు అన్నారు.

#### ప్రతి ఇంటికీ సురక్షిత నీరు

'నరేంద్ర మోదీ 3వ సారి పీఎం అయ్యి ధృడమైన సంకల్పంతో వికసిత్ భారత్–2047తో ముందుకు వెళ్తున్నారు. వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఉద్యోగాలు, ఇతర మార్పులు తీసుకొస్తున్నారు. వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ కింద వైద్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి రాబోయే 3 ఏళ్లలో రూ.58 వేల కోట్లు ఖర్చు చేసేందుకు కేంద్రం ప్రణాళిక సిద్ధం చేసింది. మీ నియోజకవర్గాల పరిధిలో జాతీయ రహదారులను ఫాస్ట్ ట్రాక్ లో పెట్టుకునేలా మీరు కృషి చేయాలి. జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్రం 50 శాతం నిధులు ఇస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం కేంద్రం ఇచ్చే డబ్బులు సరిగా ఖర్చు చేయకుండా పథకాన్ని రాష్ట్రంలో నిర్వీర్యం చేసింది. దీనిపై మళ్లీ కేంద్రాన్ని ఒప్పించి జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత నీళ్లు అందిస్తాం.' అని హామీ ఇచ్చారు.

#### అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు ఒక రికార్డ్

'స్థానిక సంస్థలకు గతంలో రూ.990 కోట్ల నిధులను ఆర్థిక సంఘం ఇవ్వలేదు... వాటిని కూడా మన ప్రభుత్వం వచ్చాక మంజూరు చేసింది. మరో రూ.1100 కోట్లు కేంద్రం నుండి మ్యాచింగ్ గ్రాంట్ గా వచ్చాయి. మరో రూ.2 వేల కోట్లను కేంద్రం అందిస్తుంది. ఉపాధి హామీ పనిదినాలను ఆమోదించేందుకు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు పెట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఈ ఆలోచన రావడం అద్భుతం. రూ.4,500 కోట్ల పనులకు గ్రామ సభల ద్వారా ఆమోదం కూడా తెలపడం ఒక చరిత్ర. ఇటువంటి కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదు...అందుకే వరల్డ్ రికార్డు లభించింది. గ్రామాల్లో రోడ్ల కనెక్టివిటీ కోసం కేంద్రం రూ.49 వేల కోట్లు ఖర్చు చేస్తోంది. రైల్వే లైన్లకు కూడా కేంద్రం నిధులు కేటాయిస్తోంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు గత ప్రభుత్వం స్థలం ఇవ్వలేదు. దీంతో జోన్ కార్యాలయం ఏర్పాటు కాలేదు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అవసరమైన భూమి ఇచ్చింది. త్వరలోనే రైల్వే జోన్ కు శంకుస్థాపన చేస్తామని కేంద్రం తెలిపింది. భారత ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ మీద ఫోకస్ పెట్టింది.' అని సీఎం వివరించారు.

#### గ్రీన్ ఎనర్జీలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు..7.5 లక్షల ఉద్యోగాలు లక్ష్యం

'పీఎం సూర్య ఘర్ పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకుని 300 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి సబ్సిడీ ఇస్తోంది. దీనికి కొంత మొత్తంలో లబ్ధిదారులను వాటాను కలుపుకుని ఏర్పాటు చేసుకుంటే రాబోయే రోజుల్లో శాశ్వతంగా విద్యుత్ బిల్లులు కట్టే పరిస్థితి ఉండదు. దీన్ని ఒక ఉద్యమంలా మనం ముందుకు తీసుకెళ్లాలి. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో పెను మార్పులు వస్తాయి. ఒకప్పుడు పొలాలకు సరిగా కరెంట్ లేని పరిస్థితి..కానీ ఇప్పుడు కుసుమ్ పథకం కింద పంపు సెట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేసుకునే పరిస్థితి ఉంది. రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో గ్రీన్ ఎనర్జీ ద్వారా 72 గిగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తితో పాటు, రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా ముందుకెళ్తాం.' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

#### ఎమ్మెల్యేలు, ఎంపీలు విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకోవాలి

'విజన్ 2047...కేంద్రం వికసిత్ భారత్ కు నాంది పలికింది...మనం స్వర్ణ ఆంధ్రప్రదేశ్ తో 2047కి విజన్ సిద్ధం చేస్తున్నాం. ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకోవాలి. మనకు ఓట్లు వేసిన ప్రజలను అన్ని విధాలా పైకి తీసుకురావడానికి కష్టపడి పనిచేద్దాం. ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. 2047 నాటికి రాష్ట్రంలో పేదరికం, ఆర్థిక అసమానతలు తగ్గుదలకు ప్రణాళిక రూపొందించుకుందాం. గత పాలకులు విచ్చలవిడిగా రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. లక్ష కోట్ల బిల్లులు పెండింగులో పెట్టారు. ఇలాంటి కష్టసమయంలో అధికారంలోకి వచ్చాం. అయినా ఎమ్మెల్యేలు, ఎంపీలు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహకారంతో ముందుకు అడుగేస్తున్నాం.' అని చంద్రబాబు అన్నారు.

#### చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి

'సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాడు 5 ప్రధాన హామీల అమలుపై సంతకం చేశాను. 16,347 ఉద్యోగాలతో డీఎస్సీకి నిర్వహణకు శ్రీకారం చుట్టాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే దిశగా ముందుకు వెళ్తాం. వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో వెయ్యి మాత్రమే పెంచింది. కానీ మనం ఒకేసారి వెయ్యి పెంచి ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలు కూడా ఇచ్చాం. వాలంటీర్లు లేకుండా పింఛన్లు ఇవ్వలేరని ప్రచారం చేశారు. సచివాలయాల చుట్టూ వృద్ధులను తిప్పి 35 మంది ప్రాణాలు తీశారు. కూటమి ప్రభుత్వం రాగానే వాలంటీర్లు లేకుండా ప్రభుత్వ యంత్రాంగంతో ఒకే రోజున పింఛన్లు పంపిణీ చేశాం. ప్రతి నెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. ఉద్యోగులు గత ఐదేళ్లలో ఏనాడూ మొదటి తేదీన జీతం తీసుకోలేదు. కానీ మన ప్రభుత్వం వచ్చాక ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నాం. మనం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూడా రద్దు చేశాం...ఇదొక భయంకరమైన చట్టం. సొంత మనుషుల్ని పెట్టుకుని రికార్డులు రాయడానికి గత పాలకులు చట్టం తెచ్చుకున్నారు. కోర్టుకు కూడా వెళ్లే అవకాశం లేకుండా చట్టం చేశారు. అందుకే అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులను కాపాడాం. రికార్డులను గత ప్రభుత్వం తారుమారు చేసి కొన్ని లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్ చేసి దోచుకున్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాలు తగలబెట్టారు. తప్పులు చేసిన వారు ఎవరూ తప్పించుకోలేరు. రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదల పొట్టగొట్టారు. అందుకే నాలుగవ సంతకంలో భాగంగా 100 క్యాంటీన్లు ఏర్పాటు చేశాం...వాటిని త్వరలోనే 203కు పెంచుతాం. నైపుణ్య గణన చేస్తే బావుంటుందని పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలతో దేశంలోనే మొదటిసారిగా నైపుణ్య గణన చేపట్టబోతున్నాం.' అని ప్రకటించారు.

#### 151 సీట్లు వచ్చాయని విర్రవీగిన వాళ్లను ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు

'ఐదేళ్ల విధ్వంసాన్ని ప్రజల ముందు పెట్టేందుకు 7 శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు పరిస్థితులను వివరించాం. వాలంటీర్ల పదవీ కాలం యేడాది ముందే అయిపోయింది. వాలంటీర్ల గురించి మాట్లాడే వ్యక్తి వాళ్లను రెన్యువల్ ఎందుకు చేయలేదు.? కొంతమందితో రాజీనామాలు చేయించారు...మిగతా వాళ్లవి కాల పరిమితి అయిపోయింది. 4 లక్షల మందితో నెలకు రూ.200 చొప్పున సాక్షి పత్రిక కొనుగోల చేయించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇది ఎక్కడా జరగలేదు. ఆ పేపర్లో వేసే అసత్యాలు, అబద్ధాలను వాలంటీర్ల ద్వారా ఇంటింటికి ప్రచారం చేశారు. తప్పుడు ప్రచారం ఎంత చేసినా, ఏదో ఒక విధంగా మభ్యపెట్టాలని చూసినా ప్రజలకు వాస్తవాలు తెలిస్తాయి. 151 సీట్లు వచ్చాయని విర్రవీగిని వారికి 11 సీట్లు వచ్చేలా చేశారంటే అదే ప్రజాస్వామ్య రహస్యం. ఉచిత ఇసుకను కూడా అమలు చేస్తున్నాం. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఇసుక అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి...వాటిపై ఇప్పుడు విచారణ చేస్తున్నాం. గతంలో వారు చేసిన తప్పులు మనం చేయకూడదు. అందరినీ కోరుతున్నాం....మీ నియోజకవర్గాల్లో నాయకులు జోక్యం చేసుకోకుండా ప్రజలకు ఇసుకను చేర్చగలిగితే మన గెలుపునకు దోహదం చేస్తుంది.

#### రెండేళ్లలో పోలవరం ఫేజ్ -1 పూర్తి చేసి జాతికి అంకితం

'ఒక వ్యక్తి స్వలాభం కోసం మద్యం విధానాన్ని మార్చారు. సొంత బ్రాండ్లు, సొంత డిస్టలరీలు ఏర్పాటు చేసుకున్నారు. నాణ్యత లేని మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారు. అక్టోబరులో కొత్త మద్యంపాలసీ అమల్లోకి వస్తుంది. నాసిరకం మద్యాన్ని నిర్మూలిస్తాం. కేంద్రం పోలవరానికి రూ.12,500 కోట్ల కేంద్రం ప్రకటించింది. కొత్త డయాఫ్రం వాల్ కూడా నిర్మించాల్సి ఉంది...2 ఏళ్లలో పోలవరం ఫేజ్–1 పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. పోలవరాన్ని పూర్తి చేసి రైతులకు, జాతికి అంకితం చేస్తాం. అమరావతికి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. రాజధాని నిర్మాణానికి వరల్డ్ బ్యాంకు ద్వారా రూ.15 వేల కోట్లు అందించేందుకు కేంద్రం ముందుకొచ్చింది. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు నిధులు కేటాయించింది...ఈ పార్కుల ద్వారా వేల సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయి. శ్రీసిటీలో 15 సంస్థలు ప్రారంభించి, మరో 6 సంస్థలకు శంకుస్థాపన చేశాం. బీపీసీఎల్ రూ.70 వేల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చింది. విశాఖపట్నం ఎన్టీపీసీ రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సుకతతో ఉంది.' అని చంద్రబాబు వివరించారు.

#### పోలీస్ వ్యవస్థలో ప్రక్షాళన..చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు

'గతంలో గ్రామాల్లో 25 వేల కి.మీ సిమెంట్ రోడ్లు వేశాం. మ్యాచింగ్ ఇచ్చుకుంటే గ్రామాల్లో అన్ని పనులు చేసుకోవచ్చు. రాబోయే ఐదేళ్లలో 17 వేల కి.మీ సీసీ రోడ్లు, 10 వేల కి.మీ సీసీ డ్రెయిన్ ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నాం. అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన రూ.1,670 కోట్లు చెల్లించాం. రాబోయే రోజుల్లో కూడా 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తాం. రైతులకు డ్రిప్ 90 శాతం సబ్సిడీతో అందిస్తాం. రూ.340 కోట్లతో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు చేస్తాం. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే నాటి సీఎం కనీసం అక్కడికి వెళ్లలేదు. పులిచింతల గేట్ కొట్టుకుపోతే రెండు సీజన్ల పాటు గేటు ఏర్పాటు చేయలేదు. గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోయింది. తుంగభద్ర గేటు కొట్టుకుపోయింది. సాగుకు నీళ్లు ఇవ్వలేమని అధికారులు ప్రకటించారు..కానీ గేట్ల నిపుణుడు కన్నయ్య నాయుడుని పంపి గేటు ఏర్పాటు చేసి నీటి వృధాను అడ్డుకున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సమస్యగా చేయడానికి చూస్తున్నారు. గతంలో వాజ్ పేయ్ హయాంలో నిధులు కేటాయించి నష్టాల నుండి గట్టెక్కించాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ కాకుండా చూస్తున్నాం. నీరు చెట్టు, నరేగా బిల్లులు కూడా విడుదల చేస్తున్నాం. పోలీసు వ్యవస్థను కూడా ప్రక్షాళన చేసి జవాబుదారీతనం తీసుకొస్తున్నాం. గత ఐదేళ్లు ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. ముంబయిలో ఉన్న హీరోయిన్ ను అరెస్టు చేసి ఇబ్బందులు పెట్టారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకుంటాం. దేవాలయాల్లో పని చేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు గౌరవ వేతనం పెంచాం. బీసీలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కూడా కేబినెట్ లో ఆమోదించాం. అసెంబ్లీలో పాస్ చేసి కేంద్రానికి పంపుతాం. అర్చకుల వేతం రూ.10 వేల నుండి 15 వేలకు పెంచాం.' అని సీఎం చంద్రబాబు వివరించారు.

#### ప్రతి ఒక్కరికీ ఇల్లు

'ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం. పెండింగులో ఉన్న ఇళ్లు పూర్తి చేస్తాం. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తాం. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇస్తాం. పట్టాదారు పాసుపుస్తకాలను రాజముద్రతో రైతులకు అప్పగిస్తాం. ఏ వ్యక్తి ఫోటోలు ఎక్కడా ఉండవు. 2047 విజన్ తో 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పెట్టుకున్నాం. అసాధ్యం అంటున్నారు...సుసాధ్యం చేసి చూపిస్తాం. నూతన ఎంఎస్ఎంఈ విధానం, నూతన ఇండస్ట్రియల్ పాలసీల త్వరలో తీసుకొస్తాం. రాబోయే రోజుల్లో పోర్టులు, ఎయిర్ పోర్టులు చాలా ముఖ్యం అవుతాయి. అన్ని ట్రస్ట్ బోర్డుల్లో బ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణులను నియమిస్తున్నాం.' అని చంద్రబాబు అన్నారు.

#### వైసీపీ హయాంలో తిరుమల ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వాడకం

'తిరుమల లడ్డూను కూడా గత ఐదేళ్లు నాసిరకంగా చేశారు. వెంకటేశ్వరస్వామి పవిత్రతను దెబ్బతీశారు. దేవుడు ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల కొవ్వును వాడారు. వెంకటేశ్వరస్వామి ప్రతిష్టతను పెంచి పవిత్రతను కాపాడుతాం. రాష్ట్రంలో రోడ్లు దారుణంగా ఉన్నాయి. ముందుగా గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రూ.500 కోట్లు మంజూరు చేశాం. పెద్ద ఎత్తున వరదలు సంభవించాయి. నా జీవితంలో చాలాసార్లు చూశాను కానీ...ఇంత పెద్ద ఎత్తున సీఎంఆర్‌ఎఫ్ కు దాతలు ఏనాడూ విరాళాలు ఇవ్వలేదు. మన కూటమి ఎమ్మెల్యేల తరపున కూడా ఒక నెల జీతం విరాళంగా ఇద్దాం. బుడమేరు ప్రాంతంలో కబ్జాలు పెరగడం వల్లే వరద ముంపునకు కారణం. బుడమేరు మరమ్మతులకు నిధులు కేటాయిస్తే గత ప్రభుత్వం వాటిని రద్దు చేశారు. ప్రకృతి విలయం, గత పాలకుల తప్పిదాలు ప్రజలకు శాపంగా మారి 10 రోజులు నీళ్లలోనే ఉన్నారు. 10 రోజుల పాటు విజయవాడ కలెక్టరేట్ లో ఉండి పరిస్థితులు సాధారణ స్థితికి తీసుకొచ్చాం. అందుకే ప్రతి ఇంటికి రూ.25 వేలు అందించాలని నిర్ణయించాం. 25 కేజీల బియ్యం, 5 రకాల నిత్యవసర సరుకులు అందించాం. బుడమేరు గండ్లను పూడ్చేందుకు మంత్రులు నిమ్మల రామానాయుడు, లోకేష్ రేయింబవళ్ళు కష్టపడ్డారు. పాడైపోయిన ద్విచక్ర వాహనాల రిపేర్లకు రూ.3 వేలు ప్రకటించాం. టర్నోవర్ ను బట్టి ఎంఎస్ఎంఈలకు ప్యాకేజీని ప్రకటించాం. ఇంత పెద్ద మొత్తంలో వరద బాధితులకు ప్యాకేజీ ఎవరూ, ఎప్పుడూ ప్రకటించలేదు. పంటలకు కూడా మొదటి సారి హెక్టారకు రూ.25 వేలు పరిహారం ప్రకటించాం. నష్టపోయిన కౌలు రైతులకే నేరుగా పరిహారం అందిస్తాం.' అని హామీ ఇచ్చారు.

#### దీపావళి పండుగ కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభం

'సూపర్ 6 హామీల్లో భాగంగా ఇచ్చిన 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని దీపావళి పండుగ రోజున మొదటి గ్యాస్ అందిస్తాం. రోజున ఉచిత గ్యాస్ సిలిండర్ మొదటి గ్యాస్ అందిస్తాం. మిగిలిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు క్రమేనా అమలు చేస్తాం. మనందరిపై పవిత్రమై బాధ్యత ఉంది. ప్రతి అడుగూ ప్రజల కోసం వేయాలి. అనునిత్యం పేదల కోసం పని చేయాలి. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దు. ఈ వంద రోజుల పాటు మీరు చూపించిన సమన్వయం అమోఘం...దీన్ని మరింత దృఢత్వంతో ముందుకు తీసుకెళ్లాలి. వైసీపీ అనునిత్యం విషం కక్కే పనిలో ఉంది...ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా తిప్పికొట్టాలి. వ్యక్తిగత విమర్శలు కాకుండా ప్రజలకు వాస్తవాలను వివరించాలి. సొంత బాబాయిని చంపి గుండెపోటు అని మొదట చెప్పి సాయంత్రానికి నారాసుర రక్త చరిత్ర అని దొంగ పత్రికలో రాసుకున్నారు. క్రూరంగా చంపిన విషయాన్ని దాచి ప్రజలను మభ్య పెట్టారు. ఇలాంటి వారి వల్ల కలిగే నష్టాలేంటో ప్రజలకు వివరించాలి. త్వరలోనే నామినేటెడ్ పోస్టులు కూడా భర్తీ చేస్తాం. గుజరాత్ లో స్థిరప్రభుత్వం కొనసాగడం వల్ల అభివృద్ధి చెందింది. 175కు 175 సీట్లు మనమే గెలుస్తాం...40 ఏళ్లు మనమే అధికారంలో ఉంటామని చెప్పం. స్థిరమైన ప్రభుత్వం వల్ల అభివృద్ధి చేసుకోగలుగుతాం. త్వరలోనే జిల్లాలకు ఇంఛార్జ్ మంత్రులను నియమిస్తాం. జిల్లాల వారీగా మూడు పార్టీల అధ్యక్షులు సమన్వయంతో పని చేయాలి. తూర్పు గోదావరి–పశ్చిమ గోదావరి, కృష్ణా–గుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా రాబోతున్నాయి...త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తాం. ప్రతి ఇంటికీ ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలు చేరవేయాలి.' అని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

సూర్య వాస్తవం Truth of News http://www.suryavastavam.in

## సంపాదకీయం

# జమిలీ ఎన్నికలకు మరో రెండు అడుగులు

జమిలీ ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. జమిలీ ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగ సవరణలు తప్పనిసరి అయిన దశలో.. పార్లమెంటు ఉభయసభలతో పాటు రాష్ట్ర అసెంబ్లీలు కూడా ఆమోదించాల్సి ఉంటుంది. రాజ్యాంగ సవరణకు పార్లమెంటులో మూడించ రెండు వంతుల ఎంపీల మద్దతు అవసరం. ప్రస్తుతం లోక్‌సభలో భాజపా బలం చూస్తే.. ఎన్డీయే పక్షాలతో పాటు ఇతర పక్షాల ఎంపీలు కూడా కొందరు సహకరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఎన్‌డీఏ బలం 293 కాగా.. రాజ్యాంగ సవరణ కోసం 362 మంది ఎంపీల మద్దతు అవసరం. ఇదే విధంగా రాజ్యసభలో ఎన్‌డీఏ బలం 121 కాగా.. రాజ్యాంగ సవరణలు చేపట్టాలంటే 164 మంది సభ్యుల మద్దతు ఉండాలి. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాల మాటలకూ గౌరవం ఉంటుంది కాబట్టి.. రాజ్యాంగ సవరణకు సగం రాష్ట్రాల అసెంబ్లీలు అనుమతించాలి. అంటే దాదాపు 14కి పైగా రాష్ట్రాలు ఆమోదం తెలపాలి. ప్రస్తుతం దేశంలో భాజపా సొంతంగా 13 రాష్ట్రాల్లో.. కూటమిగా 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉండడం కలిసి వచ్చే అంశం. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను చట్ట సభలు అంటాం. పార్లమెంటులో దేశానికి సంబంధించిన చట్టాలు చేస్తే.. అసెంబ్లీల్లో ఆయా రాష్ట్ర ప్రజల కోసం చట్టాలు చేస్తాయి. చట్ట సభల్లో చట్టాలు చేసే అధికారం అధికార పార్టీకి ఉంటుంది. అంటే ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీ అన్నమాట. ప్రస్తుతం మన దేశంలో పది వరకు జాతీయ పార్టీలు.. వందకుపైగా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. జాతీయ పార్టీలు ఇటు పార్లమెంటు, అటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలు మాత్రం రాష్ట్రాలకే పరిమితం. స్థానిక సమస్యలు, ప్రజల ఆకాంక్ష మేరకు ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించాయి. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు అధికారం చేపట్టాయి. అయితే.. తాజాగా కేంద్రం త్వరలో అమలు చేయబోతున్న జమిలి ఎన్నికలు ప్రాంతీయ పార్టీలకు పెను ముప్పుగా మారబోతున్నాయా అంటే అవుననే అంటున్నారు విశ్లేషకులు.నేషన్.. వన్ ఎలక్షన్ నినాదాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చాలాకాలంగా ప్రజల్లో చర్చ జరిగేలా చేసింది. తర్వాత దీనిని ఆచరణలో పెట్టేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటి దాదాపు ఏడాదిపాటు దేశంలోని జాతీయ, ప్రాంతీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించింది. జమిలి ఎన్నికలపై అన్ని పార్టీల అభిప్రాయం తీసుకుంది. ఇక జమిలి ఎన్నికలతో కలిగే ప్రయోజనాలు, నష్టాలను కూడా పరిశీలించింది. ఎన్నికలతో నష్టం కన్నా లాభమే ఎక్కువగా ఉండడంతో ఈమేరకు నివేదిక తయారు చేసి కేంద్రానికి నివేదించింది.రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికకు కేంద్ర కేబినెట్‌ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వచ్చే శీతాకాల సమావేశాల్లో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. ప్రస్తుతం కేంద్రంలో బీజేపీకి సంపూర్ణ మెజారిటీ లేదు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ నేపథ్యంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుకు ఆమోదం లభిస్తుందా అన్న చర్చ జరుగుతోంది. ఎన్డీఏ కూటమిలో ప్రస్తుతం ప్రాంతీయ పార్టీలు అయిన టీడీపీ, జేడీఎస్ కీలకంగా ఉన్నాయి. వీటితోపాటు జేడీయూ, అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందాలంటే 270 ఎంపీల మద్దతు అవసరం బీజేపీకి ప్రస్తుతం 235 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారు. ఇక రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి. ఎన్డీ పక్షాలు మద్దతు తెలిపితే బిల్లు ఆమోదం పెద్ద కష్టం కాదు.పార్లమెంటులో వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు ఆమోదం పొంది రాజ్యాంగ సవరణ ప్రక్రియ పూర్తయితే 2029లోనే జమిలి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. అదే జరిగితే ఈ ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలు తీవ్రంగా నష్టపోతాయి. కేబినెట్ ఆమోదించిన రామ్‌నాథ్ కోవింద్ నివేదిక మేరకు వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు కేంద్రం బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అంతకన్నా ముందు ఈ నివేదికను న్యాయ మంత్రిత్వ శాఖ ముందు 110 రోజులు ఉంచాలని కేంద్రం నిర్ణయించింది. దేశ వ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించడం ద్వారా వనరులను, సంపదను ఆదా చేయడంతోపాటు అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందిస్తుందని కేంద్రం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ నివేదికలో పేర్కొంది. ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడానికి జమిలి ఎన్నికలు దోహదపడతాయని తెలిపింది.ఇదిలా ఉంటే.. కేంద్ర కేబినెట్ ఆమోదించిన రామ్‌నాథ్ కోవింద్ నివేదికలో ఏముంది అన్న చర్చ ఇప్పుడు జరుగుతోంది. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ.. తన నివేదికలో జమిలి ఎన్నికలకు సమగ్ర రోడ్ మ్యాప్ రూపొందించింది. మొదటి విడతగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. తర్వాత వంద రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని సిఫారసు చేసింది. ఇందుకు రాజ్యాంగంలోని ఆర్టిక్ 18ని సవరించాలని సూచించింది. దీంతో రాష్ట్రాల అసెబ్లీల ఆమోదం అవసరం లేకుండానే ఎన్నికలు నిర్వహించే అవకాశం కలుగుతుందని తెలిపింది. ఈమేరకు రాజ్యాంగ సవరణలను పార్లమెంటులో ఆమోదం పొందాల్సి ఉంటుందని పేర్కొంది.రాష్ట్రాల ఎన్నికల అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం సంప్రదింపులు జరిపి కామన్ ఓటరు జాబితా, ఓటరు గుర్తింపు కార్డులను రూపొందించాలి.ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యత వహిస్తుంది. మున్సిపాలిటీ, పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యతలను రాష్ట్రాల ఎన్నికల కమిషన్‌లు చూసుకుంటున్నాయి. జమిలి ఎన్నికల్లోనూ ఇదే విధానం కొనసాగించాలి.జాతీయ పార్టీల ప్రభావమే ఎక్కువగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం వలన ప్రాంతీయ పార్టీలకన్నా.. జాతీయ పార్టీలవైపే ప్రజలు మొగ్గు చూపే అవకాశం ఉంది. దీంతో క్రమంగా చట్ట సభల్లో ప్రాంతీయ పార్టీల ప్రభావం తగ్గుతుంది. అయితే సార్వత్రిక ఎన్నికల తర్వాత నిర్వహించే మున్సిపల్, పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం ప్రాంతీయ పార్టీలే ప్రభావం చూపుతాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే చట్టాల రూపకల్పనలో మాత్రం ప్రాంతీయ పార్టీల భాగస్వామ్యం తగ్గుతుంది.

# 'సిక్కోలులో బాబాయ్-అబ్బాయ్ మార్క్

**శ్రీకాకుళం-సూర్య వాస్తవం**





బాబాయ్ అబ్బాయిలపై సిక్కోలు జిల్లా అభివృద్ధి మంత్రం ఆధారపడి ఉంది. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులకు పదవులు వచ్చాయని అంతా అన్నారు. జిల్లా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారని ప్రజలు భావిస్తున్నారు. రామ్మోహన్ నాయుడు గత పదేళ్లుగా శ్రీకాకుళం ఎంపీగానే ఉన్నారు. ఆయన పార్లమెంటులో వివిధ సమస్యలపై గళం విప్పడంతో ప్రధాన మంత్రి మోదీ దృష్టిలో పడ్డారు. అంతేకాకుండా సీనియర్ కేంద్ర మంత్రులతో కూడా ఆయనకున్న సత్సంబంధాలే ఇప్పుడు సిక్కోలు జిల్లా అభివృద్ధికి ఆస్కారం ఏర్పడనుంది. ప్రధానంగా జిల్లాలోని ఆముదాలవలస, పలాస, రైల్వే స్టేషన్లు అభివృద్ధికి ఆస్కారం ఏర్పడిందిశ్రీకాకుళం రోడ్ మీదుగా నడిచే వివిధ రైళ్లుకూడ అక్కడ స్టేషన్ లో నిలిచేందుకు కృషి చేశారు. కేవలం శ్రీకాకుళం జిల్లాపైన కాకుండా రాష్ట్రంపై రామ్మోహన్ నాయుడు దృష్టి సారించారు. మొన్నటికి మొన్న విజయవాడ ఎయిర్ పోర్టులో ప్రత్యేక మార్గాన్ని ప్రారంభించారు. దేశంలో తొలిసారి అని ప్రకటించారు. ఇక రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. గత వైసీపీ ప్రభుత్వ హాయాంలో కొటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు, సారవకోట మండలాల్లో ఏడు లిప్టు ఇరిగేషన్లు పడకేయగా వాటిన్నింటిని పునరుద్దరించారు. కొత్తగా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసి ఈ ఏడాది సుమారు రెండు వేల ఎకరాలకు నీరందించేందుకు కృషి చేశారు. ఇక గత ఐదేళ్లుగా గొట్టా బ్యారేజ్ నుంచి పలాస నియోజకవర్గంలోని వజ్రపుకొత్తూరు మండలానికి సాగునీరు గగనమైంది. దాదాపు అరకోటి రూపాయలతో ఎడమకాలువ మరమ్మత్తు పనులు చేపట్టి వంశధార సాగునీరు శివారు ప్రాంతాలకు అందివ్వడంతో ఆప్రాంతీయుల్లో ఆనందం పొంగి ప్రవహించిందిటెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. కొత్తమ్మ తల్లి జాతర సంబరాలు ప్రభుత్వం నిర్వహించడమే కాకుండా దాదాపు కోటి రూపాయలు మంజూరుకు కృషి చేశారు. ఇలా ప్రభుత్వం ఏర్పడిన తొలి వందరోజుల్లో బాబాయ్, అబ్బాయ్ తమ మార్కును చూపించారని స్థానికంగా వినిపిస్తోంది. విశాఖకు రైల్వే జోన్ డిమాండ్ అర్ధ శతాబ్దంపైగా ఉంది. ఇప్పటికి 55 ఏళ్ల కిందట విశాఖకు రైల్వే జోన్ కావాలని ఆనాటి విశాఖ లోక్ సభ సభ్యుడు తెన్నేటి విశ్వనాథం పార్లమెంట్లో గళమెత్తారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం సమయంలో కొత్త జోన్లు ప్రకటించినా విశాఖకు ఆ అదృష్టం దక్కలేదు. ప్రధానిగా వాజ్ పేయ్ హయాంలోనూ మరికొన్ని రైల్వే జోన్లను ఇచ్చారు. అయినా కూడా విశాఖ పేరు ప్రస్తావనకు లేదు, విభజన హామీలలో చివరికి చోటు దక్కింది. ఆంధ్రప్రదేశ్ రెండుగా విడిపోయి దశాబ్దం దాటింది. కానీ ఇంకా రైల్వే జోన్ కూతను మాత్రం విశాఖ వాసులు వినలేదు. విశాఖ రైల్వే జోన్ ఇచ్చేశామని 2019 ఎన్నికల ముందు కేంద్రం ప్రకటించింది. కానీ అయిదేళ్లలో అడుగు ముందు పడలేదు. దానికి వైసీపీ ప్రభుత్వం భూమి చూపించలేదని కేంద్రంపేర్కొంది. తాము భూమి ఇచ్చామని వైసీపీ చెప్పింది. ఎక్కడ గ్యాప్ ఉందో తెలియదు కానీ అలా ఆ ప్రాజెక్ట్ అయితే నిలిచిపోయిందిప్రస్తుతం ఏపీలో, కేంద్రంలో ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. దాంతో బీజేపీ రైల్వేజోన్ ఇవ్వడం పెద్ద సమస్య కాదు. ఏపీ సీఎం చంద్రబాబుకూడా అడిగి తెచ్చుకోగలరు. కానీ ఆలస్యం మాత్రం అలాగేకొనసాగుతోంది. విశాఖ రైల్వే జోన్ అదిగో ఇదిగో అనికేంద్రం గడచిన మూడు నెలలలో ప్రకటనలు చేస్తున్నారు. తాజాగా విశాఖకు మరో వందే భారత్ రైలు మంజూరు చేసిన సందర్భంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు రైల్వే జోన్ మీద మళ్లీ ఊరించే ప్రకటన చేశారు. విశాఖ రైల్వేజోన్కు త్వరలోనే భూమిపూజ నిర్వహిస్తామని చెప్పారు. దానికి ఒక ముహూర్తం కూడా ఆయన ప్రకటించారు. దసరా పండుగ తరువాత పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. దీంతో పదేళ్ల ఎదురుచూపులకు దసరా తర్వాత ఐనా తమకు శుభవార్త వస్తుందా అని ఉత్తరాంధ్ర వాసులు ఆలోచిస్తున్నారు.విశాఖకు రైల్వే జోన్ వస్తే తెన్నేటి కల సాకారం అవుతుందని అంటున్నారు. ఇక విశాఖపట్నం రైల్వే జోన్కు సంబంధించి రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే రైల్వే జోన్ హెడ్ క్వార్టర్స్ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రైల్వే జోన్ కార్యాలయం కోసం టీడీపీ కూటమి విశాఖలో ఇప్పటికే 52 ఎకరాలను కేటాయించిన క్రమంలో ఇక కేంద్రానిదే ఆలస్యం అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఈ సువిశాలమైన ప్రాంతంలోనే రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేస్తారని వినిపిస్తోంది.

# స్టాలిన్‌కు వారసత్వం

## - డిప్యూటీ సీఎం పదవి



**చెన్నై, సెప్టెంబర్ 19, (న్యూస్ పల్స్)**

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎం కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడు తన అనంతరం వారసుడు ఎవరు అన్నదీ పెద్ద ఎత్తున చర్చ నడిచింది. చర్చ అనడం కన్నా అదో పెద్ద వివాదం అని చెప్పొచ్చు. అప్పటికే డీఎంకె యువజన విభాగం అధ్యక్షుడిగా ఉన్న స్టాలిన్ తన వారసుడు అంటూ కరుణానిధి స్వయంగా ప్రకటించారు. పెద్ద కుమారుడైన అళగిరి కరుణానిధి వారసత్వం కోసం తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే వారసుడిగా తన అనంతరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వ్యూహాత్మకంగా 2009 లోక్ సభ ఎన్నికల అనంతరం డిప్యూటీ సీఎంగా స్టాలిన్‌ను ఎంపిక చేశారు. ఆ సమయంలో కరుణానిధి ఆరోగ్యం కూడా పూర్తిగా సహకరించకపోవడం అటు పార్టీ ఇటు ప్రభుత్వం రెండు విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటాడన్న వ్యూహంతో ఆరోజు కరుణానిధి ఆ నిర్ణయం తీసుకున్నారు. కరుణానిధి మరణానంతరం స్టాలిన్‌కు పార్టీ పగ్గాలు చేజిక్కించుకునేందుకు సీఎం అయ్యేందుకు ఆరోజు కరుణానిధి నిర్ణయం ఎంతగానో దోహదపడింది. ప్రస్తుతం ఎంకే స్టాలిన్ కూడా అదే ఆలోచనతో తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ కు వారసత్వం దక్కాలన్న వ్యూహంతో ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రివర్గంలో చోటు కల్పించిన స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ ను డిప్యూటీ సీఎం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలు స్తోంది. ప్రస్తుతం ఉదయ నిధి స్టాలిన్ రాష్ట్ర యువజన సంక్షేమ క్రీడాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం సీఎంగా ఉన్న స్టాలిన్ ఆరోగ్యపరంగా కూడా చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొంటున్నారు.



ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించాలంటే మంత్రిగా కంటే ఉపముఖ్యమంత్రిగా ఉండడం మంచిదన్న ఆలోచనతో స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది 2026 లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు కూడా డీఎంకేకు ప్రతిష్టాత్మకం కానున్నాయి. తమిళనాడులో డీఎంకే ఏఐడిఎంకె ప్రధాన పార్టీలుగా ఉండగా, వచ్చే ఎన్నికల్లో ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన పార్టీ కూడా బరిలో ఉండబోతోంది. దీంతో పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే స్టాలిన్ తోపాటు తన అనుకున్న ముఖ్యమైన వారు పార్టీ బాధ్యతలను షేర్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకోసమే వీలైనంత త్వరగా డిప్యూటీ సీఎం చేయడం, ఇటు పార్టీకి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు సులువుగా ఉంటుందని స్టాలిన్ ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీఎంకే వర్గాలు చెబుతున్నాయి.మరోవైపు గతంలో తండ్రి కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే డిప్యూటీ సీఎం అయ్యాక పార్టీలో స్టాలిన్ మంచి పట్టు సాధించగలిగారు.

ఇప్పుడు తన కుమారుడు ఉదయినిధి స్టాలిన్ కు కూడా అదే ఫార్ములా ఉపయోగపడుతుందని గట్టిగా భావిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. నేడో రేపో ఈ ప్రకటన అధికారికంగా రానుంది. మరోవైపు సీఎం స్టాలిన్ తాజాగా అమెరికా పర్యటన తర్వాత హడావిడిగా తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోంది. స్టాలన్ ఆరోగ్యం కూడా సహకరించడం లేదన్న వార్తలు వస్తున్నాయి. దీంతో ఉదయనిధి స్టాలిన్ ను పార్టీలో స్ట్రాంగ్ చేయాలన్న వ్యూహమూ ఉంది. స్టాలిన్ ఆరోగ్యం సరిగా లేని కారణంగా నిర్ణయం అనివార్యంగానూ చెబుతున్నారు.



## ఆడిటోరియం నిర్మాణానికి విరాళం

**రాయదుర్గం- సూర్య వాస్తవం:** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప రాయదుర్గం జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులకు విరాళం ఇచ్చారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో వాల్మీకి యూత్ నాయకుల హరీష్ కుమార్‌తో కలిసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేష్ ఇతర కమిటీ సభ్యులకు రూ. 10100లు విరాళం వితరణ చేశారు. జూనియర్ కళాశాల ఆవరణలో నూతన ఆడిటోరియం నిర్మాణం చేపట్టనున్నట్లు ఆ కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, అధ్యాపకులు ఆడిటోరియం నిర్మాణం విషయమై వాల్మీకి సంఘం అధ్యక్షులకు వివరించడంతో ఆయన సుముఖత వ్యక్తం చేసి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా బండి కిష్టప్ప మాట్లాడుతూ వాల్మీకి సంక్షేమ సేవా సంస్థ అధ్యక్షులు అధ్యాపకులు, అభివృద్ధి కమిటీ సభ్యుల తో మాట్లాడుతూ ఆడిటోరియం విద్యార్థులతోపాటు, ఎన్నో కళా సంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని మీ ఆలోచన అభినందనీయమని ఆయన తెలిపారు. మీరు తలపెట్టిన ఆడిటోరియం నిర్మాణంకు స్థానిక వ్యక్తిగా నా వంతు సహకారం అందించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

## ఘనంగా పౌష్టికాహార మహోత్సవం



**గుమ్మగట్ట - సూర్య వాస్తవం:** గుమ్మగట్ట మండలంలో తాళ్లకెర అంగన్వాడి టు సెంటర్లో గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ పద్మావతి అన్నారు. గురువారం స్థానిక తాళ్లకెర గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఒ పద్మావతి మాట్లాడుతూ మహిళలు యుక్త వయసునుంచే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. దీనివల్ల గర్భిణీ సమయంలో ఆరోగ్యకరమైన శిశువులు జన్మిస్తారని, దీంతో తల్లీబిడ్డకి మంచిదని అన్నారు. పౌష్టికాహారంపై ప్రతి సెంటర్లోను అవగాహన కల్పించాలని తెలిపారు. స్థానికంగా ఉన్న గర్భిణులు, 15 మంది మహిళలు, శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. అలాగే బాలింతలు హాజరయ్యారు. సూపర్వైజర్ అంజినమ్మ పాల్గొన్నారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకుంటే ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజినమ్మ సూచించారు. మండలంలోని తాళ్ళకెర , కృష్ణాపురం, కోనాపురం గ్రామంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం మాసోత్సవాలను అంగన్వాడీ సిబ్బంది ఘనంగా నిర్వహించారు.

## చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం

**అనంతపురం సిటీ - సూర్య వాస్తవం:**
అనంతపురం జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈడిగ కులస్తులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు టిడిపి రాష్ట్ర ఈడిగ సాధికారిత సమితి సభ్యుడు ఈడిగ గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఈడిగా సాధికారిత సమితి సభ్యుడు ఈడిగ గోపాల్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ ఈడిగ కులస్తులకు రాష్ట్రంలో మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపేందుకు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించడం జరిగిందని అదే విధంగా కల్లుని ఎక్స్ఛేంజ్ శాఖ నుండి తొలగించి సొసైటీలకు ఐదు ఎకరాల భూమిని ఇవ్వాలని ఉచితంగా బోరు సదు పాయం కూడా కల్పించాలని ఈత పార్టీ ఖర్జూరపు మొక్కలు ఉచితంగా ఈడిగ కులస్తులకు పంపిణీ చేసి వీడియో కులస్తు లకు అవసరమైన ఆదరణ పనిముట్ల క్రింద లైసెన్స్ ఉన్న కార్మికుడికి ఉచితంగా టు వీలర్ ప్రమాదవశాత్తు చనిపోతే 20 లక్షల రూపాయలు కుటుంబానికి చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఈడిగ గోపాల్ గౌడ్ ,శ్రీనివాసులు గౌడ్, పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయన పల్లి రాజు శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్ ,గంగాధర్ గౌడ్ ,శ్రీరాములు గౌడ్ ,జయ ప్రకాష్ గౌడ్, జల్లిపల్లి చంద్ర గౌడ్, మధు గౌడ్, గాది లింగప్ప గౌడ్, టీచర్ నారాయణ స్వామి గౌడ్, రఘు రాములు గౌడ్, సుబ్బరాయుడు గౌడ్, ధనుంజయ్ గౌడ్, మహిళా నాయకురాలు శకుంతలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నార్పలలో 'స్వచ్ఛతా హి సేవ'

**అనంతపురంబ్యూరో-సూర్యవాస్తవం:**
ఆనందోత్సాహాలతో స్వచ్ఛతాహి సేవ వేస్ట్ టు ఆర్ట్ కార్యక్రమం నిర్వహణ నార్పలలోని ఎం జె పి ఏ పి బీసీ డబ్ల్యూ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో గురువారం నాడు కాలుష్య నియంత్రణ మండలి వేస్ట్ టు ఆర్ట్ కార్యక్రమాన్ని పోటీలను ఇక్కడ ఉన్న 360 పైచిలుకు బాలికల మధ్య ఆనందంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మన పరిసర ప్రాంతాలలో ఉన్న వేస్టుతో ఏ విధంగా మనము వస్తువులు చేసుకోవచ్చు అనేదానిమీద పోటీలు నిర్వహించారు ఇందులో గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనంతపురం అనిల్ కుమార్ పాల్గొన్నారు బాలికలు చేసిన వందలాది వస్తువులను తిలకించి అందరికీ ట్రోఫీలు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఈ స్కూలు ఎన్నుకోవడం ఇందులో ఈ కార్యక్రమం చేపట్టడం అందుకు సహకరించిన ప్రిన్సిపల్ శ్రీమతి సంగీత గారిని పాఠశాలను నిర్వహిస్తున్న తీరును అభినందించారు.గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనంతపురం అనిల్ కుమార్ మాట్లాడుతూ తాము ఈ కళాశాలలో దాదాపు రెండున్నర సంవత్సరాలుగా వివిధ కార్యక్రమాలు పర్యావరణహిత కార్యక్రమాలు చేస్తున్నామని ఇక్కడ పిల్లలే సమకూర్చుకున్న కిచెన్ గార్డెన్ అలాగే వర్మీ కంపోస్ట్ అలాగే రైన్ వాటర్ హార్వెస్టింగ్ హోం ఫర్ బర్డ్స్ వాటర్ ఫాల్స్ ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీసైక్లింగ్ వర్క్ షాప్స్ లో పిల్లలు ఎప్పుడూ చురుగ్గా పాల్గొంటారని అందుకు ఈ వేదిక సరైన వేదికని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు చేసిన పడేసిన ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ తో చేసిన ట్రీగార్డ్స్ మరియు డ్రిప్ ఇరిగేషన్ సిస్టం అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి గ్రీన్ ఆర్మీ ఆలోచనకు ఊపిరి పోసిన పిల్లలకు అభినందనలు తెలిపారు అనిల్ కుమార్ ఈ వేస్ట్ ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ తో చేసిన ట్రీ కార్డ్స్ ని జిల్లా వ్యాప్తంగా ఆచరణలోకి తెస్తామని దీనివలన కొన్ని కోట్ల లీటర్ల నీరు ఆదా అవుతుందని అలాగే కొన్ని వేల ప్లాస్టిక్ బాటిల్ భూమిలోకి వెళ్లకుండా చెట్లను సంరక్షిస్తాయని ఆయన తెలిపారు.






# ముంబై పోలీసులమంటూ బెదిరింపులు

- ఓ వ్యక్తి నుంచి రూ.33 లక్షల కాజేసిన వైనం
- బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు..
- ఆరుగురు సైబర్ నేరగాళ్లు అరెస్ట్...

**అనంతపురం క్రైం - సూర్యవాస్తవం:** ముంబై పోలీసులమంటూ బెదిరింపులకు దిగి ఓ వ్యక్తి నుంచి 33 లక్షలు కాజేసిన ఓ కేసులో బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు రంగంలోకి దిగి ఆరుగురు సైబర్ నేరగాళ్లని అరెస్టు చేసినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న వెల్లడించారు. గురువారం ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు వివరాలను అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ తో కలిసి ఎస్పీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గురువారం నాడు తాము ముంబై పోలీసులు అని, పోలీస్ యూనిఫామ్ వేసుకుని వాట్సప్ వీడియో కాల్ చేసి నరేష్ గోయల్ అనే వ్యక్తి కెనరా బ్యాంక్ ద్వారా 500 కోట్లు అప్పుగా తీసుకున్నాడని ఆ డబ్బులు సంస్థ కు వాడకుండా వివిధ అకౌంట్లో డబ్బులు వేశాడని అందులో మీ అకౌంట్ కూడా ఉందని మీరు కూడా 20 లక్షలు కమిషన్ తీసుకున్నారంటూ వాట్సప్ వీడియో కాల్ లో బెదిరించి బాధితుడి నుండి రూ.33 లక్షలు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారు. డబ్బులు వేయకపోతే నిన్ను నీ కుటుంబ సభ్యులను మీ ప్రాంతానికి వచ్చి అరెస్టు చేసి ముంబైకి తీసుకుని వెళ్తామని బెదిరించారు. బాధితులు ఫిర్యాదు మేరకు ఈ కేసును ఎస్పీ సీరియస్ గా తీసుకొని, సైబర్ క్రైమ్ టీమ్ కు ఈ కేసును అప్పగించారు.ఈ కేసును ఛేదించిన సైబర్ క్రైమ్ సీఐ తిమ్మారెడ్డి, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వరరావు, సిబ్బందిని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి కర్ల శ్రీనివాసులు, ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు పాల్గొన్నారు.




## పాడి పోషణ రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్సుపై అవగాహన



**హిందూపురం రూరల్ - సూర్య వాస్తవం:**
బేవినాహల్లి గ్రామ పంచాయతీ పశు సంవర్తక శాఖ రైతు సేవా కేంద్రం లో గురువారం పాడిపశువులకు మరియు గొర్రెలు మేకలు కల చిన్న మరియు సన్న కారు రైతులకు భారత ప్రభుత్వం ద్వారా పాడి పోషణ ఋణ సదుపాయం,పశు కిసాన్ క్రెడిట్ కార్డుల దరఖాస్తుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఆనంద, పంచాయతీ కార్యదర్శి గౌరమ్మ, ఏంపీటీసీ అశ్విని నాగరాజు వార్డు సభ్యులు, నాయకులు, సచివాలయం సిబ్బంది ప్రారంభించారు. పశు సహాయ సంచాలకులు డాక్టర్. సోమనాథ, పశు వైద్యాధికారి డాక్టర్ దీపిక పర్యవేక్షణలో రైతులు దరఖాస్తులు స్వీకరించారు. అవసరమైన రైతులకు మేలైన జాతుల కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తామని బ్యాంకు ద్వారా రూ.2 లక్షల వరకు ఋణం పొందచన్నారు.రైతు సేవా కేంద్రం సహాయకులు. షైక్ అబ్దుల్ రహీమ్ కిసాన్ క్రెడిట్ కార్డు గురించి క్లుప్తంగా అవగాహన కల్పించారు.



## ఉమర్ ఫారూఖ్ ఖాన్‌కు బజ్మ్ ఏ షాహీన్ ఉత్తమ సేవా పురస్కారం



**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** బజ్మ్ ఏ షాహీన్ వారి ఆధ్వర్యంలో సామాజిక సేవకుడు బాబాజీ వారి అధ్యక్షతన జరిగిన 47వ జాతీయ ఉర్దూ కవి సమ్మేళనంలో సామాజిక సేవకుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ పాల్గొన్నారు జాతీయ స్థాయిలో జరిగిన ఈ ఉర్దూ ముషాయిరా మరియు కవి సమ్మేళనం బెంగళూరు లోని రవీంద్ర కళాక్షేత్రంలో ఘనంగా జరిగింది. దేశం లోని మహానగరాలకు చెందిన ఉర్దూ సేవకులు కవులు రచయితలు వందలాది మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీమంత్రి రోషన్ బేగ్ సామాజిక సేవకులు బాబాజీ మౌలానా సయీద్ బాఖవీ చేతుల మీద ఉమర్ ఫారూఖ్ ఖాన్ బజ్మ్ ఏ షాహీన్ ఉత్తమ సేవా పురస్కారం పురస్కారం అందుకున్నారు. ఈ పురస్కారం ఉమర్ ఫారూఖ్ ఖాన్ కు 59 సార్లు రక్త దానం చేస్తూ దాదాపు 16000 వేల మందికి గర్భిణీల ప్రసవాలకు శస్త్ర చికిత్సలకు తలసీమియా బాధితులకు రక్తదానంతో సహకారాలు అందించినందుకు వందలాది అనాథ కోవిడ్ మహమ్మారి శవాల అంత్యక్రియలు చేసినందుకు మత సామరస్య పరమత సహనం సోదర భావం వసుధైక కుటుంబ నిర్మాణం చైతన్య కార్యక్రమాలు చేస్తూ శాంతి సామర స్యాలు జాతీయ సమైక్యత దేశ సుస్థిరత నిర్మాణం లో అహర్నిశలూ చైతన్య కార్యక్రమాలు నిర్వహి స్తున్నందుకు ఈ బజ్మ్ ఏ షాహీన్ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ పురస్కారం అందుకొన్నందుకు పుర ప్రముఖులు సామాజిక సేవకులు ప్రజా సంఘాలు అభినందించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రైవేట్ బస్సు



**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మండలంలోని ఇందిరమ్మ కాలనీ సాయిబాబా గుడి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికుల వివరాల మేరకు బెంగళూరు నుండి ధర్మవరంకు వెళ్తున్న వెంకటేశ్వర ప్రైవేట్ బస్సు మనేసముద్రరంకి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఢీకొనింది. వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీటీపీ కాలువ పనులు పూర్తయ్యేలా చూడండి

**- సాగునీటి సలహా మండలి సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని**



**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లాలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం కళ్యాణదుర్గం ఇక్కడి రైతులకు నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జీడిపల్లి నుంచి బీటీపీ వరకు, కుందుర్పి బ్రాంచ్ కేనాల్ కు నీళ్లు ఇచ్చే లక్ష్యంతో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2019లో బీటీపీ కాలువ పనులు ప్రారంభించారు.. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ప్రాజెక్ట్ పనులను నిర్వీర్యం చేశారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో తెలిపారు.. బీటీపీ కాలువ పనులు పూర్తి చేసి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులతో పాటు కుందుర్పి బ్రాంచ్ కేనాల్ కు నీళ్లు తీసుకురావాలని దీని ద్వారా కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు ఎంతో ఉపాయుక్తంగా ఉంటుందని అమిలినేని సలహా మండలి దృష్టికి తీసుకువచ్చారు.. ముఖ్యమంత్రి తప్పకుండా ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసేలా జిల్లా మంత్రులు కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

# శాంత్రిభద్రతల విషయంలో ఎక్కడా రాజీపడొద్దు

**- రూరల్ నూతన డీఎస్పీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**- ఎమ్మెల్యే సునీతతో డీఎస్పీ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వక భేటి**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** రాప్తాడు నియోజకవర్గ పరిధిలో శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేయాలని రూరల్ నూతన డీఎస్పీ వెంకటేశ్వర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు కొత్తగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో పరిటాల సునీతతో ఆమె క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. అనంతపురం రూరల్ తో పాటు రాప్తాడు, అత్మకూరు ప్రాంతాల్లో సమస్యల గురించి చర్చించారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన పరిణామాలు.. టీడీపీ నేతల్ని ఇబ్బందులు పెట్టిన తీరు గురించి ప్రస్తావించారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలే తమకు ముఖ్యమని.. పార్టీలకు అతీతంగా పని చేయాలని సూచించారు. తమ వైపు నుంచి ఎలాంటి ఒ?త్తిళ్లు ఉండవన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం అందేలా చూడాలని పరిటాల సునీత డీఎస్పీకి సూచించారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**- మానవత్వం చాటుకున్న జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు**



**పామిడి-సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామానికి చెందిన, సాయి ఫోటో గ్రాఫర్, ఇద్దరు అన్నదమ్ములు ఆగస్టు 29వ తేదీన పామిడి జాతీయ రహదారి 44 రోడ్డు నందున. రోడ్డు ప్రమాదంలోలో మరణించడం జరిగింది. అందుకు వారికుటుంబానికి సహాయంగా పామిడి మండలం పామిడి టీమ్ తారక్ ట్రస్ట్ సభ్యులు పామిడి పట్టణంలోనీ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తమ వంతు సహాయంగా, జగన్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, అర్జున్, శివ, సాయి అందరి తరుపున రూ.31వేలు ఆర్థిక సాయం మృతుడి భార్యకు అందజేశారు.

# జిల్లా ఎస్పీని కలిసిన గుమ్మనూరు జయరాం



**పామిడి - సూర్యవాస్తవం:** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు అయిన గుమ్మనూరు జయరాం గురువారం అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ.పి.ఎస్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఉన్న ఎస్పీ పూల బుక్నినీ అందజేసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోషకాహారంతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యం

**- సీడీపీఓ చల్లా లలిత**



**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** అందుబాటులో చౌకగా లభ్యమయ్యే ఆకు కూరలు, కాయగూరలు, పండ్లతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యభాగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ అనంతపురం అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ చల్లా లలిత అన్నారు. అర్బన్ లోని ఎర్రనేల కొట్టాల అంగన్వాడీ కేంద్రం-3లో అంగన్వాడీ టీచర్ నక్షత్ర ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన పోషన్ మాహ్ కార్యక్రమానికి సీడీపీఓ లలిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గర్భం ధరించినప్పటి నుంచి ప్రసవం అయ్యే దాకా ఎటువంటి ఆహారం తీసుకోవాలో తెలిపారు. ప్రసవానంతరం కూడా తల్లీబిడ్డ ఎలాంటి పోషక పదార్థాలు తీసుకోవాల్సి ఉంటుందో వివరించారు. మన ప్రాంతంలోనే తక్కువ ధరకు దొరికే ఆకు కూరలు, కాయగూరలు, పండ్లు, పాలు, గుడ్లు క్రమం తప్పకుండా తీసుకుంటే సుఖ ప్రసవంతో పుట్టబోయే బిడ్డ, తల్లి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని పేర్కొన్నారు. పుట్టిన బిడ్డకు కూడా ఎప్పుడెప్పుడు ఎలాంటి పోషక విలువలు కలిగిన అనుబంధ ఆహారం ఇవ్వాలో అందరికీ అర్థమయ్యేలా వివరించారు.ఇలా పోషక పదార్థాలు తీసుకుంటే ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరమే ఉండదని స్పష్టం చేశారు. అనంతరం వివిధ రకాల పోషక పదార్థాలు కలిగిన పదార్థాలు ప్రదర్శించి వాటి ఉపయోగాలు విషాదీకరించారు. చివరగా గర్భిణులు, బాలింతలు, చిన్నారు లతో ప్రతిజ్ఞ చేయించారు. సూపర్ వైజర్ విష్ణువర్ధిని, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

**రాణి నగర్‌లో సీమంతాలు**

అనంతపురం రాణినగర్ అంగన్వాడీ కేంద్ర - 4లోనూ సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ లక్ష్మీనరసమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం చేశారు.

# రాప్తాడుకు సాగు, తాగునీరు ఇవ్వండి

**- జిల్లా కలెక్టర్, ఐఏబీ ఛైర్మన్ కు పరిటాల సునీత విజ్ఞప్తి**
**అనివార్యకారణాల వలన ఐఏబీకి గైర్హాజరు.**
**- వీలైనన్ని చెరువులకు సాగునీరు ఇవ్వాలని సునీత వినతి**



**అనంతపురం బ్యూరో - సూర్యవాస్తవం:** రాప్తాడు నియోజకవర్గానికి హెచ్చెల్సీ, హంద్రీనీవా నుంచి వీలైనంత ఎక్కువ సాగు నీరు అందించాలని జిల్లా కలెక్టర్, ఐఏబీ ఛైర్మన్ వినోద్ కుమార్ కు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. గురువారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశానికి ఆమె అనివార్యకారణాల వలన గైర్హాజరయ్యారు. ఈనేపథ్యంలో ఆమె ఐఏబీ ఛైర్మన్ కు లేఖ ద్వారా నియోజ కవర్గంలో నెలకొన్న తాగు, సాగునీటి సమస్యల్ని విన్నవించారు. పీఏబీఆర్, హంద్రీ నీవా మీద ఆధారపడి మాత్రమే రాప్తాడు నియోజకవర్గానికి తాగు, సాగునీరు అందుతోందన్నారు. కానీ పిఏబీఆర్ కుడి కాలువ నుంచి గత కొన్నేళ్లుగా మాకు రావాల్సిన నీరు రాలేదన్నారు. దీని వలన చాలా మంది రైతులు నష్టపోయారని.. ఈసారైనా కేటాయింపులు చేసిన విధంగా నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పీఏబీఆర్ నుంచి శ్రీసత్యసాయి తాగునీటి పథకం కింద చాలా గ్రామాలకు నీరు సరిగా అందడంలేదన్నారు. ఈ పథకాల నిర్వహణలోని లోపాలు మరియు ఇటీవల కార్మికులు తరచూ సమ్మెలకు వెళ్లడం వలన నీటి సరఫరా ఆగిపోతోందన్నారు. దీని వలన తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులు నిరంతరం విధుల్లో ఉండేలా.. వారి సమస్యలు తీర్చాలని కోరారు. అలాగే రాప్తాడు నియోజకవర్గానికి పీఏబీఆర్ నుంచి ప్రతి ఏటా ఇచ్చే నీటి కంటే అవసరం మేరకు అదనంగా నీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా ద్వారా గత ఐదేళ్లుగా చెరువులకు నీళ్లు అందక, చెరువులు నిండక రైతులు ఇబ్బందులు పడ్డారని.. ఈసారి రాప్తాడు నియోజకవర్గంలో వీలున్న చెరువులన్నింటికీ నీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాలువల నిర్వహణపై కూడా అధికారులు ఒకసారి పరిశీలించాలని ఐఏబీ ఛైర్మన్‌కు పరిటాల సునీత విన్నవించారు.



# మంత్రిని కలిసిన పామిడి బిజెపి నాయకులు

**పామిడి-సూర్యవాస్తవం:** గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం బిజెపి నాయకులు, గురువారం అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు,సత్య కుమార్ యాదవ్" ఎమ్మెల్యే బండారు శ్రావణి, అనంతపూర్ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర రావుని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రైజింగ్ రాజశేఖర్ గౌడ్ పామిడి మండల బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పూజారి లక్ష్మీదేవి, కలిసి పుష్ప గుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలిశారు.

# డిఎస్‌పిని కలిసిన ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు



**గుమ్మగట్ట - సూర్య వాస్తవం:** కళ్యాణదుర్గం డివిజనల్ డి.ఎస్.పిని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. డివిజన్ పరిధిలో ఉన్న మాదిగల సమస్యల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీఆర్ పెన్నప్పమాదిగ.... జిల్లా ఉపాధ్యక్షుడు మారెప్ప, ఎమ్మార్పీపిస్సీ నియర్ నాయకులు బైరసముద్రం నాగరాజు, గూనిపల్లి దొనస్వామి.రాయదుర్గం నియోజకవర్గం కలగోడు రాము. యువసేన నాయకులు నందేష్.తదితరులు పాల్గొన్నారు.

# 10 రోజులు ముందుగా హెచ్‌ఎల్‌సి కెనాల్‌కి నీటిని విడుదల చేస్తాం

**- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**నార్పల - సూర్యవాస్తవం:** మనకి దసరా పండుగ ముందుగా వచ్చి నట్టే ఈనెల 23 వ తేదీ సోమవారం హెచ్ ఎల్ సి కాలువ కి నీటి నీ విడుదల చేస్తామని శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ నియోజక వర్గ ప్రజానీకానికి శుభవార్త వెల్లడించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగినటువంటి ఐఏబీ సమావేశంలో కలెక్టర్ తో పాటు ఉమ్మడి జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్ సత్య కుమార్ శింగనమల నియోజకవర్గం వర్గానికి హెచ్ ఎల్ సి నీరు విడుదలపై సానుకూలంగా స్పందించారని బండారు శ్రావణి శ్రీ తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వంమని రైతులు ఎవరు ఆందోళ చెందాల్సిన అవసరం లేదన్నారు.చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామన్నారు. 130 రోజులు నీటి సరఫరా ఉంటుందన్నారు.గతంలో ఒన్ అండ్ ఆఫ్ పద్ధతి ఉండేదన్నారు.ఇప్పుడు అలా ఉండదన్నారు. హెచ్ ఎల్ సి కాలువ కి నీటి సరఫరా ఒకే విధంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం కనీసం డ్యాం గేట్లు కి గ్రీస్ కూడా పెట్టలేని పరిస్థితి ఉందన్నారు.నెల రోజుల నుండి శింగనమల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పలు మార్లు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశామన్నారు. ఐఎబి సమావేశం ఉమ్మడి జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్,సత్య కుమార్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. హెచ్.ఎల్.సి అధికారులు సాగునీటి విభాగం వారు రైతాంగం వచ్చిన హెచ్.ఎల్.సి నీరును సక్రమంగా సద్వినియం చేసుకోవడానికి సమిష్టి కృషి చేయాలన్నారు. సింగనమల నియోజకవర్గానికి ముందుగానే నీరు వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపీజీబీ ద్వారా విద్యార్థులకు సాయం



**రాప్తాడు - సూర్య వాస్తవం :** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ద్వారా కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అర్హులైన పేద విద్యార్థులకి రూ.5000 ఆర్థిక సహాయం అందిస్తోందని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ పి.అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు.రాప్తాడు మండల పరిధిలోని ఎం.బండమీదపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామంలో బాగా చదువుతున్న ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ రూ.5000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ పి.ఆర్.వెంక టేశ్వర్ ప్రసాద్, టీచర్ జి.మురళి క్రిష్ణ,బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

ఉమ్మడి కడప జిల్లా

శుక్రవారం
20 సెప్టెంబర్ 2024




## పౌష్టిక ఆహారంతోనే మంచి ఆరోగ్యం

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య**

**దువ్వూరు– సూర్య వాస్తవం :** గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికారంతోనే మంచి ఆరోగ్యం లభి స్తుందని ఐసిడిఎస్ గుడిపాడు సెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ సౌజన్య తెలిపారు. గురువారం పౌష్టిక మాసోత్సవా లలో భాగంగా సెక్టార్లో ఉన్న అంగన్వాడీ టీచర్లు సంగటి తిమ్మాయపల్లె అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక ఆ హారా వారోత్సవాలను నిర్వహించారు. ఇందులో బాగంగా గర్భిణీలు భాలింతలు, పిల్లలు తీసుకునే పౌష్టిక ఆహారాలను ప్రదర్శించారు. ఈ సందర్బంగా సూపర్ వైజర్ సౌజన్య మాట్లాడుతూ పౌష్టిక ఆహారాల గురించి వాటి లాభాల గురించి హజరైన బాలింతలకు, గర్భినీలకు, తల్లులకు వివరించారు. మన ఇండ్ల చుట్టూ పరిసర ప్రాంతంలో లభించే ఆకు కూరలు, కూరగాయలును వండుకొని తినడం వల్ల మంచి ఆరోగ్యం వస్తుందన్నారు. ఆరోగ్య విష యాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ప్రభుత్వం నుండి సరఫరా అవుతున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా సకాలంలో వారికి అందజేయాలని టీచర్లకు సూచించారు. ఈ కార్యక్ర మంలో పిల్లల తల్లులు, గుడిపాడు సెక్టార్ అంగన్వాడీ టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ప్రాంగణంలో 28న పాత ఫర్నీచర్ వేలం

**కడప బ్యూరో – సూర్య వాస్తవం :** జిల్లాకోరప్రాంగణంలో వాడుకలోలేని, మర మ్మతుకు అనుకూలంగా లేని పాత ఫుర్నీచర్, చెక్క వస్తువులు, ఇతరత్రాలు వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవచ్చని జిల్లా ప్రధాన జడ్జి కార్యాలయ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి.వి.ఎం. కృష్ణ రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన జిల్లా కోర్టు ప్రాంగణంలో వాడుకలో లేని, మరమ్మతుకు అనుకూలంగా లేనటివంటి పాత ఫుర్నీచర్, చెక్క వస్తువులు తదితర 58 రకాల వస్తువులను (రూ.40 వేలు అంతకన్నా తక్కువ కాకుండా బహిరంగంగా వేలం వేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే డీజల్ జనరేటర్ డోర్స్ (రూ. 5 వేలు అంతకన్నా తక్కువ కాకుండా బహిరంగంగా వేలం వేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. వేలం ద్వారా విక్రయించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల స్థానిక పరిసర ప్రాంతాల వారు ఈ నెల 28 తేదీన సాయంత్రం 4 గంటలకు జిల్లా కోర్టు ప్రాంగణం నందు నిర్వహించే వస్తువుల వేలం పాటలో పాల్గొనేందుకు విరివిగా హాజరు కావాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

**షరతులు:** 1) జయప్రదమైన వేలం దారులు డబ్బులు కట్టిన వెంటనే తన ఖర్చులతో పేర్కొన్న వస్తువులను తీసుకొని వెళ్ళవలెను. 2) ఎటువంటి కారణాలను పేర్కొనకుండా వేలం తేదీని మార్చుకొనుటకు గాని వేలం రద్దు చేయుటకు గాని మా కార్యాలయం నకు అధికారం కలదు. 3) వేలం సంతృప్తిగా లేనియెడల వేలం రద్దు చేయుటకు మా కార్యాలయమునకు సంపూర్ణ అధికారం కలదు. ఇతర సమాచారం కొరకు కోర్టు కార్యాలయం పని చేయు వేళలలో సంప్రదించగలరని తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ మృతికి రెడ్యం సోదరుల సంతాపం



**మైదుకూరు– సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన ఖాజీపేట అగ్రహారంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొంగు శ్రీనివాసులు (52సం) మృతికి వైసిపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైసీపీ నేత కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. తీవ్ర అనారోగ్యంతో తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందిన శ్రీనివాసులు మృతదేహాన్ని స్వగ్రామం అగ్రహారంలో వారిస్వగృహంలో శీను మృతదేహం పై పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం శ్రీను కుమారులు ప్రశాంత్, శ్రీకాంత్, మణికంఠ, భార్య శ్రీమతి బొంగు సిద్దమ్మ, తల్లి శ్రీమతి బొంగు సిద్దమ్మలతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. మంచి మనిషి మాకు అత్యంత ఆప్తులు శీను పిన్న వయసులో మరణించడం అత్యంత బాధకరం, దురదృష్టకరమని రెడ్యం సోదరులు ఆవేదన వ్యక్తపరిచారు. బొంగు కుటుంబానికి రెడ్యం కుటుంబం అండగా ఉంటుందని రెడ్యం సోదరులు భరోసా కల్పించారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కుటుంబానికి ధైర్యము, స్థైర్యం, మనోనిబ్బరం ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం సోదరులు తెలిపారు.

## నలుగురు జూదరుల అరెస్ట్..!

**- రూ17,400 నగదు స్వాధీనం**

**- ఎస్ఐ వినోద్ కుమార్**



**దువ్వూరు– సూర్యవాస్తవం :** మండలంలోని క్రిష్ణంపల్లె గ్రామంలో నలుగురు జూదరులను అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న రూ.17,400ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు దువ్వూరు ఎస్ ఐ ఎస్. వినోద్ కుమార్ తెలిపారు.గురువారం దువ్వూరు మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు దువ్వూరు ఎస్ ఐ వినోద్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుండి 17,400 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పుంగునూరు ఇలాకాలో ఆగని వైసీపీ అరాచకాలు..

- భూ కబ్జాకు యత్నించిన వైసిపి నేతలు..
- అర్థ రాత్రి ఇంట్లోకి చొరబడి దంపతులపై పైశాచిక దాడి..
- మారనాయుదాలతో కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు..
- రెండు రోజుల్లో చంపేస్తాం అంటూ మాస్ వార్నింగ్...




**మదనపల్లె క్రైమ్ – సూర్యా వాస్తవం :** పుంగనూరు ఇలా కాలో వైసీపీ అరాచకాలు పెట్రేగిపోతున్నాయి. చౌడేపల్లి మండలంలోని బోయకొండ ఆలయానికి సమీపాన ఉన్న కోట్ల విలువ చేసే హుండీ సతీష్ కుమార్ భూమిని వైసీపీ నేతలతో చేతులు కలిపి 1015 ఖాతా నంబర్ లోని సగభాగం జయచంద్ర దౌర్జన్యంగా రాయించుకుని కబ్జా చేశాడు. అంతటితో ఆగకుండా కొంత భూములను అక్రమంగా రిజిస్టర్ చేయించారు. దిగువపల్లె గ్రామ విఆర్ఓ రాజన్న ఈ భూ వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. కిరాయిలను అర్ధ రాత్రి సమ యంలో ఇంటిలోకి పిలుచుకొచ్చి లోపలకి చొరబడి మారనాయుధాలతో బుధవారం రాత్రి సతీష్ కుమార్, మాలతి, సరిత దంపతులపై దాడి చేశారు. ఈ దాడిలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. దాడి అనంతరం కూతల కృష్ణ, చదల్ల నుంచి వచ్చిన రెడ్డప్ప లు కిరాయి గుండాలతో కలసి రెండు రోజుల్లో సతీష్ కుమార్ ను చంపేస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడిలో గాయపడిన బాధితులను కుటుంబీకులు చికిత్సల కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో వైద్యం పొందుతున్నారు. దాడి విషయమై బాధితులు చౌడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆసుపత్రిలో చికిత్స పొంది తర్వాత వస్తే కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నా వంద ఎకరాల కోట్ల విలువైన భూములను కబ్జా చేయాలని జయచంద్ర, కూతల కృష్ణ, చదల్ల రెడ్డెప్ప, బోయకొండ క్రాస్ లో వుండే వైసీపీ నేతలతో తనకు ప్రాణ హాని ఉంది మాకు రక్షణ కల్పించాలని దంపతులు విజ్ఞప్తి చేశారు...



### 22న రైతు సేవా సమితి

# జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**- సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ**



**మైదుకూరు – సూర్య వాస్తవం:** కడప జిల్లా మైదుకూరు పట్టణం లోని కడప రోడ్ మేధా డిఫెన్స్ అకాడమీలో ఈ నెల 22వ తేదీ ఉదయం 10 గంటల నుండి జరిగే రైతు సేవాసమితి జిల్లా మహాసభను జయప్రదం చేయాలని గురువారం మైదుకూరు పట్టణంలో రైతు సేవా సమితి నాయకులు శ్రేయోభిలాషులతో కలిసి సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ కరపత్రం విడుదల చేశారు. ఈ మహాసభ వక్తలుగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు, బొజ్జ దశరథరామిరెడ్డి, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొగ్గుల గుర్రప్ప నాయుడు, కార్మిక నేత ఆర్టిపిపి యూనియన్ లీడర్ సుబ్బిరెడ్డి తదితరులు హాజరవుతున్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రమణ మాట్లాడుతూ కడప జిల్లాలో 2022వ సంవత్సరంలో ఏర్పడినటువంటి రైతు సేవా సమితి గత మూడు సంవత్సరాలుగా రైతుల సమస్యలతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందించి పాలకుల ద్వారా అధికారుల ద్వారా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుంది. సమితి ఏర్పడి మూడు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా సమితి నిర్మాణ మహాసభలు జరుపుకొని భవిష్యత్తులో కడప జిల్లాలో రైతుల ఎదుర్కొన్న పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు రాజోలి, జోలదరాశి లాంటి నూతన ప్రాజెక్టులు అలాగే ప్రాజెక్టులలో నీరు ఉన్న పంట కాలవలు లేనటువంటి తెలుగు గంగ ప్రాజెక్ట పంట కాలువలు కోసం అలాగే గాలేరు నగరి, హంద్రీనీవా తదితర ప్రాజెక్టుల పూర్తి కోసం, రైతుల పెట్టుబడుల కోసం ప్రభుత్వం ప్రకటించిన 20 వేల రూపాయల పథకం అమలు కోసం, రైతు సమస్యలతో పాటు ప్రజల మౌలిక వసతుల మేరుగు కోసం ప్రభుత్వంపై పోరాటం, నిరుద్యోగుల ఉపాధి కోసం, కర్మాగారాల కోసం నిరుద్యోగులు చేస్తున్న పోరాటంలో కలిసి భవిష్యత్తులో రైతు సేవా సమితి కూడా కలిసి పనిచేసేందుకు సమితి నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకొనుటకు22 తేదీ జరుగుతున్న రైతు మహా సభను జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి నియోజకవర్గం నుంచి రైతులు రైతు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని కరపత్ర విడుదల సందర్భంగా రైతు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏవి. రమణతో పాటు కే.రామ్మోహన్, శ్రీనివాసులు, మిద్దె వెంకటేష్, మూలే రామాంజనేయరెడ్డి, భాష, గాబ్రియల్ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో మహిళ మృతి..

**- నీట మునిగి కొడుకు చనిపోయిన సంవత్సరానికే తల్లి మరణం..**

**- గొల్లపల్లిలో అలుముకున్న విషాదం ...**





**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** పాము కాటేసి మహిళా రైతు మృత్యువాత పడ్డ విషాదకర సంఘటన మదనపల్లె మండలంలో గురువారం మధ్యాహ్నం జరిగింది. ఏడాది క్రితం నీట మునిగి కన్న కొడుకు మృత్యువాత పడ్డ ఏడాది తిరగకనే అదే రోజే కన్నతల్లి పాముకాటుకు గురై మృత్యువాత పడడంతో ఆ ఇంట తీవ్ర విషాదాన్ని నింపింది. ఘటనపై మృతురాలి కుటుంబీకులు, తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని దుబ్బిగానిపల్లె పంచాయతీ, గొల్లపల్లికి చెందిన శ్రీనివాసులు భార్య రమాదేవి (40), తన వ్యవసాయ బోరు వద్ద పొలం పనులుచేస్తుండగా, కాలిపై పాము కాటేసింది. దీంతో ఆమె తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబీకులు వెంటనే 108 కు సమాచారం అందించారు. 108 సూరి బాదితురాలిని హుటా హుటిన జిల్లా ఆసుపత్రికి తరలించే లోపే ఆమె మృతి చెందింది. ఏడాది క్రితం కొడుకు నీడ మునిగి చనిపోవడంతో ఆ కుటుంబం ఇంకా కోలుకోలేదు. ఏడాది ఇక్కడ తిరగకనే అదే రోజే ఇంట్లో మరొకరు మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నారు. రమాదేవి మరణ వార్తతో గొల్లపల్లిలో విషాద చాయలు అలుముకున్నాయి. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా 'స్వచ్ఛతా హి సేవా'






**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాసిల్దర్ లక్ష్మీ ప్రసన్న మరియు శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి లు పేర్కొన్నారు.గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు పంచాయతీ,రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల నుండి ర్యాలీని ప్రారంభించి ఎమ్మార్వో కార్యాలయం మీదుగా వై జంక్షన్లో మానవహారాన్ని నిర్వహించి స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ స్వచ్ఛత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు.గ్రామాలలో మురుగునీటి కాలువల శుభ్రత ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాల పైన బహిరంగ మలమూత్ర విసర్జన పైన అవగాహన కల్పించాలని అన్నారు.పరిసర ప్రాంతాలలో శ్రమదానాలు కూడా నిర్వహించి ప్రతి ప్రాంతాన్ని శుభ్రపరచి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని స్వచ్ఛ ప్రతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, డిటి రాఘవేంద్రరావు, పంచాయతీ సెక్రెటరీ, ఎం సుదర్శన్ రెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్పిఓ వెంకటకృష్ణారెడ్డి, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి..

**-సమయపాలన కచ్చితంగా పాటించాలి...**
**- కమిషనర్ పి. నరసింహ ప్రసాద్**

**చిత్తూరు– సూర్యా వాస్తవం :** నగరంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కమిషనర్ మిట్టూరు మస్టర్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మస్టర్ పరిధిలోని పారిశుధ్య కార్మికుల హాజరు నమోదు తనిఖీ చేశారు. వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ తీరుపై ఆరా తీశారు. పారిశుధ్య కార్మికులు, మేస్త్రీలు, వార్డు పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు నిర్దేశించిన సమయం క్షేత్రస్థాయిలో



ఉండాలన్నారు. పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని, పనుల నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యం కనిపించరాదన్నారు.

**పారిశుధ్య నిర్వహణలో మార్పు కనిపించాలి..**

నగరంలో పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేక మార్పు కనిపించాలని, కంటికి కనిపించేలా పారిశుధ్యం మెరుగు పరచాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ప్రజారోగ్య విభాగం అధికారులు, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఎక్కడా అపరిశుభ్ర పరిసరాలు కనిపించరాదని, ప్రధానంగా డంపర్ బిన్లు సకాలంలో క్లియర్ చేసి శుభ్రంగా ఉంచాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో పారిశుధ్య లోపం కనిపిస్తోందని.. ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు అవసరమైన పుష్కాట్లు, డబ్బాలు, డంపర్ బిన్లు ఇతర అవసరమైన పరికరాలు ఎన్ని అవసరమో వార్డు వారిగా నివేదించాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్రా ఏ 2047 సాధనకు

# మండల స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయండి

**- 23 నుండి మండల స్థాయి అధికారులు సమావేశాలు నిర్వహించాలి**
**- 100 రోజులు, వార్షిక, ఐదేళ్ళ ప్రణాళికలతో శాఖల వారీగా నివేదిక 30లోపు అందజేయాలి : కలెక్టర్**



**చిత్తూరు– సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లాలో వ్యవసాయ అనుబంధ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, ఇండస్ట్రియల్ క్లస్టర్ల అభివృద్ధికి ప్రణాళికల రూపొందిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ వివరించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ అమరావతి నుండి జిల్లా కలెక్టరులతో స్వర్ణ ఆంధ్రా ఏ 2047 కు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా సచివాలయం నుండి వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా లో వ్యవసాయ అనుబంధ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, ఇండస్ట్రియల్ క్లస్టర్ల అభివృద్ధి కి ప్రణాళికలను రూపొందిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి వివరించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్వర్ణ ఆంధ్రా ఏ2047 లక్ష్య సాధన కోసం మండల స్థాయి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇందుకోసం ఈనెల 23 సోమవారం నుండి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించేలా చర్యలు చేపట్టి ఈనెల 30వ తేదీలోపు నివేదికను అంద జేయా లన్నారు.అదే క్రమంలో జిల్లా స్థాయి లో సమీకృతం చేసి నివేదిక ను అక్టోబర్ 15వ తేదీ లోపు సిద్ధం చేయాలన్నారు. స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్ పర్యవేక్షణ మరియు అమలు విధానంలో ఐదేళ్ళ దీర్ఘకాలిక వ్యూహం అమలు చేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. ఆమేరకు రాష్ట్ర స్థాయిలో నవంబర్ ఒకటవ తేదీన రాష్ట్ర స్థాయిలో ప్రారంభించ నున్నట్లు తెలిపారు.

ఈ క్రమంలో రానున్న ఐదేళ్ళు కాలంలో 2024 నుంచి 2029 వరకూ ఒక విజన్ తో కూడిన నివేదిక అందచేయాలనన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రతి శాఖ వారి శాఖలో సాధించాల్సిన లక్ష్యాలను అందుకు మండల స్థాయిలో తీసుకోవలసిన అంశాలు తో కూడిన నివేదికను సిద్ధం చేయాలన్నారు. ఉదాహరణకు వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పెంచడం, ఎఫ్ పి ఓ ల సమావేశాల నిర్వహణ మరియు ఉద్యానవన శాఖకు సంబంధించి బిందు తుంపర్ల సేద్యాల పరికరాల పంపిణీ, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు ఇలా ప్రతి శాఖలో లక్ష్యాల సాధన విషయంలో ఆచరణ సాధ్యం అయ్యే విధంగా ప్రతిపాదనలు అంద జేయాల్సి ఉంటుందన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పన, పరిశ్రమలకి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికల రూపకల్పనలో పూర్తిగానిమగ్నంకావాలన్నారుమండల స్థాయిలో ఈ సమావేశాల నిర్వహణ లో ప్రజా ప్రతినిధులను స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశంలోపంచాయతీ రాజ్ ఆర్ అండ్ బిఎస్ఈలు చంద్రశేఖర్ రెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి, జడ్పీ సీఈఓ గ్లోరియా, సిపిఓ సాంబ శివారెడ్డి, హౌసింగ్‌డి ఆర్ డి ఏ.మెప్మా, పీడీలు పద్మనాభం, తులసి, రాధమ్మ , వ్యవసాయ పశుసంవర్ధక శాఖల జిల్లా అధికారులు మురళీకృష్ణ డాక్టర్ ప్రభాకర్, డిఇఓ దేవరాజు, డిపిఓ లక్ష్మి, బీసీ సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు రబ్బానీ భాష రాజ్యలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)**

**చిత్తూరు– సూర్యా వాస్తవం :** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని గురువారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) చిత్తూరు కమిటీ ఆధ్వర్యంలో నూతన కమీషనర్ కలిసి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, యూనియన్ ప్రధాన కార్యదర్శి విజయకుమార్ లు మాట్లాడుతూ సమస్యలు అనేకం ఉన్నాయని గతంలో అధికారులను పదేపదే కలిసినా పరిష్కారం కాలేదని తమరైన పరిష్కారం చేయాలని కోరారు. పర్మనెంట్ ఉద్యోగులు ఎక్కువ మంది మహిళలు పని చేస్తున్నారని వారికి రకరకాల సమస్యలు ఉన్నప్పటికీ వాటిపై పరిష్కారం చేసే దిశగా కృషి చేయాలన్నారు. ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు.

**పరిష్కారం చేస్తానని కమిషనర్ హామీ**

ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై ఎప్పుడైనా కలవచ్చని ప్రస్తుతం ఉన్న సమస్యలపై పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సమస్యల పరిష్కార వేదికను

# సద్వినియోగం చేసుకోండి

**మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు**



**కుప్పం – సూర్య వాస్తవం :** కుప్పంమున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు పేర్కొన్నారు. గురువారం కుప్పం మున్సిపాలిటీలోని అర్బన్ కాలనీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుంచి మునిసిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు, కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, వేలు, టిడిపి నేత మణి అర్జీలను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్డులలో క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతోందన్నారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి ఎండార్స్మెంట్ అందజేస్తున్నామన్నారు.

## వీఆర్వో అంత్యక్రియలకు

# రూ.25వేలు చెక్కు అందజేత



**బంగారుపాళ్యం– సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం టేకుమంద వీఆర్వో రాజ్ కుమార్ గురువారం అకాల మరణం చెందారు. అది తెలుసుకున్న తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ రెవిన్యూ సిబ్బందితో కలిసి తుంబకుప్పంలోని అతని నివాసంలో భౌతికాయానికి నివాళులు అర్పించారు. అంత్యక్రియలు గాను 25వేలు రూపాయలు రాజ్ కుమార్ భార్యకు అందించారు. ఈ కార్యక్రమంలో తోటి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు వార్డు సచివాలయ కార్యదర్శులకు బదిలీల కౌన్సిలింగ్

**చిత్తూరు– సూర్య వాస్తవం :** ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని పుర/నగర పాలకల్లోని వార్డు సచివాలయ కార్యదర్శుల బదిలీల కౌన్సిలింగ్ శుక్రవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో జరుగుతుందని నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. బదిలీల కోసం ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న వార్డు కార్యదర్శులు ఉదయం ఎనిమిది గంటలకు కౌన్సెలింగ్ కు హాజరు కావాలన్నారు. నగరపాలక కార్యాలయంలో వీసీ హాల్లో వార్డు అడ్మిన్, శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్, వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్, అమినిటీ, ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్, అంతర్ జిల్లా బదిలీల కోసం ప్రత్యేకంగా టేబుల్స్, అధికారులను, సిబ్బందిని కేటాయించారు. కౌన్సిలింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రాహుల్ గాంధీపై అనుచిత వ్యాక్యలు తగవు

**-కాంగ్రెస్ నాయకుల నిరసన**



**చిత్తూరు– సూర్య వాస్తవం :** రాహుల్ గాంధీ పై శివసేన పార్టీ ఎమ్మెల్యే షిండే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శివసేన పార్టీ ఎమ్మెల్యే షిండే రాహుల్ గాంధీ నాలుకను కోసి తెచ్చిన వారికి రూ.11 లక్షలు పారితోషికం ఇస్తానని చెప్పడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమే అవుతుంది అన్నారు. దీని వెనకాల బీజేపీ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. వెంటనే షిండే రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పకపోతే దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిక్కీ రాయల్, పరదేశి తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన





**బంగారుపాళ్యం – సూర్యవాస్తవం :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజవర్గం, బంగారుపాలెం మండలం, పర్యటనలో భాగంగా, ఏపి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సెప్టెంబర్ 20వ తేదీ శుక్రవారం బంగారుపాళ్యం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెసి విద్యాధరి, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అధికారులు, నాయకులతో కలిసి బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకున్న శాసనసభ్యులు మురళీమోహన్ ముందుగా డయాలసీస్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సలహాలు సూచనలు చేసారు. అనంతరం అక్కడి నుండి గురువారం రాత్రి మంత్రి నారా లోకేష్ బస చేయనున్న ఎస్.ఎల్.వి కళ్యాణ మండపం, ప్రజా క్షేత్రం సభ జరిగే యన్.కోటూరు గ్రామం వద్ద జరిగే ఏర్పాట్లపై చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోల్ తో కలిసి ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లపై చర్చించారు. ఎక్కడ ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసన సభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ డయాలసీస్ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం రాత్రి బంగారుపాళ్యంకు విచ్చేయనున్న మంత్రి ఎస్.ఎల్.వి కళ్యాణ మండపంకు చేరుకుని రాత్రి బస చేయనున్నారని తెలిపారు. అనంతరం శుక్రవారం ఉదయం 10 గంటలకు బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని డయాలసీస్ కేంద్రంను ప్రారంభిస్తారని, అనంతరం యన్.కోటూరు గ్రామం వద్ద జరిగే ప్రజా క్షేత్రం కార్యక్రమంకు హాజరవుతారని తెలియజేశారు.ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసామని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు.

# అక్రమ టపాకాయలు సీజ్

**- వ్యక్తిపై కేసు నమోదు**



**తవణంపల్లి – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం చేరాల గ్రామంలో లోకేష్ అనే వ్యక్తి ఇంట్లో సోదాలు నిర్వహించగా లైసెన్స్ లేకుండా కలిగి ఉన్న టపాసులను సీజ్ చేసి వ్యక్తి పైన కేసు నమోదు చేసినట్లు తవణంపల్లి ఎస్సై చిరంజీవి తెలిపారు. గురు వారం ఉదయం 9 గంటలకు ఆయన మీడియాకు వెల్లడిస్తూ తవణంపల్లి మండలం చారాల గ్రామంలో రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు బుధవారం అర్ధరాత్రి లోకేష్ అనే వ్యక్తి ఇంట్లో సోదాలు నిర్వహించగా లైసెన్స్ లేకుండా అక్రమంగా ఇంట్లో కలిగి ఉన్న రూ. లక్ష 75 వేల రూపాయలు విలువచేసే టపాకాయలను సిజ్ చేసిఅతని కస్టడీలోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంబి,ంచామన్నారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశానుసారం మండల కేంద్రంలో ఎవరైనా అక్రమంగా టపాకాయలు లైసెన్స్ లేకుండా విక్రయిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై చిరంజీవి హెచ్చరించారు.

# డిసెంబర్ 20న 'గేమ్ ఛేంజర్'



హీరో రామ్‌చరణ్, హీరోయిన్ కియారా అద్వానీ నటించిన చిత్రం 'గేమ్‌ఛేంజర్'. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా ఈ సినిమా విడుదల చేస్తామని గతంలో నిర్మాత దిల్‌రాజు ప్రకటించారు.కానీ విడుదల తేదీపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా మ్యూజిక్ డైరెక్టర్ ఇచ్చిన హింట్‌తో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. వచ్చే వారం నుంచే గేమ్‌ఛేంజర్‌కు సంబంధించిన అన్‌స్టాపబుల్ ఈవెంట్స్ డిసెంబర్ 20 వరకూ జరుగుతాయని పోస్ట్‌చేశారు. దీంతో అదేరోజున సినిమా విడుదలవుతుందని అభిమానులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీకాంత్, ఎస్‌జే సూర్య, అంజలి, నవీన్ చంద్ర కీలకపాత్రల్లో నటించారు. గేమ్‌ఛేంజర్ సినిమా షూటింగ్ పూర్తికావటంతో రామ్‌చరణ్ తరువాత సినిమా నటించడానికి సిద్ధమవుతున్నారు. బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో నటించే ఈ సినిమాలో బాలీవుడ్ హీరోయిన్ జాన్వీకపూర్ నటిస్తున్నారు. ఇటీవల ఈ మూవీకోసం ఫిట్‌నెస్ ట్రైనర్ శివోహంతో కలిసి కసరత్తులు చేస్తున్నట్లు ట్విట్టర్‌లో పోస్టుచేశారు.




## సంపత్ నందితో 'శర్వా 38'

సంపత్ నంది దర్శకత్వంలో శర్వానంద్ ఓ సినిమా చేయనున్నారు. ఈ సినిమా శర్వా సినీ కెరీర్‌లో 38వ సినిమాగా రానుంది. లక్ష్మీ రాధా మోహన్ సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో, సాంకేతిక ప్రమాణాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా కెకె రాధామోహన్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇది 1960ల చివరలో భారతీయ సెల్యులాయిడ్‌లో ఉత్తర తెలంగాణ, తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న గ్రామీణ నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామా. వెండితెరపై ఇంతకు ముందెన్నడూ రానటువంటి కథ, కథనాలతో ఈ సినిమా ఉండనుంది. కొంతకాలంగా కథపై కసరత్తు చేస్తున్న దర్శకుడు శర్వాను మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేయనున్నారు. 60ల నాటి పాత్రను పోషించేందుకు శర్వానంద్ సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారు. తాజాగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో బీడుబారిన భూమిలో మంటలు చెలరేగుతున్నట్లు చూపించారు.

# 27న 'హిట్లర్' విడుదల

విజయ్ ఆంటోనీ నటించిన సినిమా 'హిట్లర్'. ఈ సినిమా ఈనెల 27న విడుదల కానుంది. చెందూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ ఏడో ప్రాజెక్టుగా ఈ సినిమాను నిర్మిస్తోంది. డీటీ రాజా, డిఆర్ సంజయ్ కుమార్ నిర్మాతలు. యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ధన రూపొందిస్తున్నారు. గురువారం ఈ సినిమా నుంచి ట్రైలర్ విడుదలైంది. 'ఈ ప్రపంచంలో నిజమైన పవర్ అన్నది డబ్బు, అధికారం కాదు. ఒక మనిషిని నమ్మి అతని వెనుకున్న జనమే' పవర్ ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. విజయ్ ఆంటోనీ డిఫరెంట్ గెటప్స్‌లో ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ముగ్గురిని కాల్చి చంపేస్తాడు. ఈ తెలివైన క్రిమినల్ కోసం పోలీసులు వేట సాగిస్తుంటారు. యాక్షన్ సీక్వెన్సులతోపాటు తన ప్రేయసితో హీరోకున్న రొమాంటిక్ లవ్‌స్టోరీని ట్రైలర్‌లో రివీల్ చేశారు. రియా సుమన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ తదితరులు నటించారు. సినిమాటోగ్రఫీ నవీన్‌కుమార్ ఐ, సంగీతం వివేక్, మెర్విన్.27న 'హిట్లర్' విడుదల విజయ్ ఆంటోనీ నటించిన సినిమా 'హిట్లర్'. ఈ సినిమా ఈనెల 27న విడుదల కానుంది. చెందూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ ఏడో ప్రాజెక్టుగా ఈ సినిమాను నిర్మిస్తోంది. డీటీ రాజా, డిఆర్ సంజయ్ కుమార్ నిర్మాతలు. యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ధన రూపొందిస్తున్నారు. గురువారం ఈ సినిమా నుంచి ట్రైలర్ విడుదలైంది. 'ఈ ప్రపంచంలో నిజమైన పవర్ అన్నది డబ్బు, అధికారం కాదు. ఒక మనిషిని నమ్మి అతని వెనుకున్న జనమే' పవర్ ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. విజయ్ ఆంటోనీ డిఫరెంట్ గెటప్స్‌లో ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ముగ్గురిని కాల్చి చంపేస్తాడు. ఈ తెలివైన క్రిమినల్ కోసం పోలీసులు వేట సాగిస్తుంటారు. యాక్షన్ సీక్వెన్సులతోపాటు తన ప్రేయసితో హీరోకున్న రొమాంటిక్ లవ్‌స్టోరీని ట్రైలర్‌లో రివీల్ చేశారు. రియా సుమన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ నటించారు.





# క్వార్టర్స్‌కు మాళ్విక

**- ప్రపంచ 25వ ర్యాంకర్‌పై గెలుపు**

చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో మాళవిక సంచలనం

చెంగ్డూ (చైనా): భారత యువ షట్లర్ మాళవిక బన్సోద్ చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో మరో సంచలనం నమోదు చేసింది. గురువారం ఇక్కడ జరిగిన మహిళల సింగిల్స్ ప్రి క్వార్టర్‌ఫైనల్లో 22ఏళ్ల మాళ్విక 21-17, 19-21, 21-16తో 25వ ర్యాంకర్, స్కాట్లాండ్‌కు చెందిన గిల్మోర్‌ను చిత్తుచేసింది. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో మాళ్విక ఏకంగా 7వ ర్యాంకర్ ప్రపంచ 7వ ర్యాంకర్ గ్రెగోరియా మరిస్క (ఇండోనేషియా)ను ఓడించిన సంగతి తెలిసిందే. శుక్రవారం జరిగే క్వార్టర్‌ఫైనల్లో మాళ్విక టాప్‌సీడ్, జపాన్‌కు చెందిన యమగుచితో తలపడనుంది. ఇక త్రిసా-గాయత్రి, సుమిత్-సిక్కి, ఆకర్షి కశ్యప్, కిరణ్ జార్జి వంటి యువ ఆటగాళ్లు తొలి రౌండ్‌లోనే ఇంటిబాట పట్టిన సంగతి తెలిసిందే.



# పంజాబ్ కోచ్‌గా పాంటింగ్

## ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్

**న్యూఢిల్లీ :** ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఐపీఎల్ 2025 సీజన్ నుంచి పంజాబ్ కింగ్స్ చీఫ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఈ మేరకు రికీ పాంటింగ్ పంజాబ్ కింగ్స్ యాజమాన్యంతో నాలుగేండ్ల కాంట్రాక్టు కుదుర్చుకున్నారు. ఏడు సీజన్ల పాటు ఢిల్లీ క్యాపిటల్స్‌కు చీఫ్ కోచ్‌గా పని చేసిన రికీ పాంటింగ్ మూడు సీజన్లు ఆ జట్టును ప్లే ఆఫ్స్‌కు చేర్చారు. పంజాబ్ కింగ్స్ ఐపీఎల్‌లో తొలి టైటిల్ కోసం ఎదురుచూస్తుండగా.. పాంటింగ్ శిక్షణ సారథ్యంలో సరికొత్త పంజాబ్ కింగ్స్‌ను చూస్తారని ఆయన అన్నారు.



# అశ్విన్ సెంచరీ

**- జైస్వాల్, జడేజా అర్ధసెంచరీలు**
**- భారత్ 339/6**



**చెన్నై:** టీ20 వరల్డ్ కప్ తర్వాత స్వదేశంలో తొలి సిరీస్‌లో భారత జట్టు మొదట్లో తడబడినా ఆఖరికి నిలబడింది. పాకిస్థాన్‌పై టెస్టు సిరీస్ విజయోత్సాహాన్ని కొనసాగించిన బంగ్లా భారత్‌ను ఆదిలో ఇరుకున పెట్టింది. పేసర్ హసన్ హహమూద్ (4/58) ధాటికి టాపార్డర్ విఫలమైనా యశస్వీ జైస్వాల్(56) మెరుపులతో కోలుకుంది. ఇక మిడిలార్డర్‌లో రవిచంద్రన్ అశ్విన్(102 నాటౌట్), రవీంద్ర జడేజా(85నాటౌట్)ల ఎదురు దాడితో బంగ్లాదేశ్ కుదేలైంది. రెండో సెషన్ నుంచి మొదలైన టీమిండియా ఆధిపత్యం ఆఖరి సెషన్‌లో తారా స్థాయికి చేరింది. అశ్విన్, జడేజాలు దూకుడే మంత్రగా చెలరేగడంతో బంగ్లా బౌలర్లు, ఫీల్డర్లు బిక్కమొహాలు వేశారు. ఈ ఇద్దరూ ఏడో వికెట్‌కు 195 పరుగుల భాగస్వామ్యంతో రోహిత్ సేన పటిష్ఠ స్థితిలో నిలిచింది. తొలి రోజు ఆట ముగిసే సరికి టీమిండియా స్కోర్.. 339/6. రెండో రోజు కూడా వీళ్లు ఇదే తరహాలో ఆడితే బంగ్లాకు కష్టకాలమే.

### హసన్ విజంభణతో..

టాస్ గెలిచిన బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. పిచ్ పేస్‌కు అనూకలించడం బంగ్లా పేసర్లకు వరమైంది. హసన్ హహమూద్(4/58) సూపర్ బౌలింగ్‌తో తొలి సెషన్‌లోనే మూడు కీలక వికెట్లు తీసి టీమిండియాను ఒత్తిడిలోకి నెట్టాడు. అతడి విజంభణకు రోహిత్ శర్మ(6), శుభ్‌మన్ గిల్(0), విరాట్ కోహ్లీ(6)లు క్రీజులో నిలవలేకపోయారు. ఆ దశలో యశస్వీ జైస్వాల్(56), రిషభ్‌పంత్(39) సమయోచితంగా ఆడి స్కోర్ బోర్డును ముందుకు నడిపారు. లంచ్ తర్వాత పంత్ త్వరగానే ఔటయ్యాడు. ఆ తర్వాత కేఎల్ రాహుల్(16) జతగా ఇన్నింగ్స్ నిర్మించిన యశస్వీ అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. ప్రమాదకరంగా మారుతున్న యశస్విని నిషద్ రానా వెనక్కి పంపాడు. ఆ కాసేపటికే రాహుల్ అతడిని అనుసరించాడు. అప్పటికీ 144 పరుగులకే ఆరు వికెట్లు పడ్డాయి. అంతే.. టీమిండియా స్కోర్ 200 అయినా దాటుతుందా? లేదా? అని స్టేడియంలో కూర్చున్న, టీవీల ముందున్న అభిమానుల్లో చిన్న సందేహం. కానీ, ఒత్తిడిలో పలుమార్లు చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడిన అశ్విన్(102 నాటౌట్), జడేజా(85 నాటౌట్)లు క్రీజులో పాతుకుపోయారు. బంగ్లా బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ పరుగుల సాధించారు. అలాగని జిడ్డు ఆట ఆడలేదు. బౌండరీలతో బంగ్లాదేశ్ బౌలర్ల లయను దెబ్బతీసి టీమిండియాను ఆదుకున్నారు. తనకెంతో ఇష్టమైన చెపాక్ స్టేడియంలో అశ్విన్ తన మార్క్ ఆటతో రెచ్చిపోయాడు. టాపార్డర్ విఫలైమన చోట సాధికారిక ఇన్నింగ్స్‌తో వారెవ్వా అనిపించాడు. బంగ్లా బౌలర్ల ఎత్తులను చిత్తు చేస్తూ అశ్విన్ కేవలం 108 బంతుల్లోనే శతకగర్జన చేశాడు.

### స్కోర్‌బోర్డు

ఇండియా తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)షాద్మన్ ఇస్లామ్ (బి)నహిద్ రానా 56, రోహిత్ శర్మ (సి)శాంటో (బి)హసన్ మహ్మద్ 6, శుభ్‌మన్ (సి)లింటన్ దాస్ (బి)హసన్ మహ్మద్ 0, కోహ్లి (సి)లింటన్ దాస్ (బి)హసన్ మహ్మద్ 6, పంత్ (సి)లింటన్ దాస్ (బి)హసన్ మహ్మద్ 39, కెఎల్ రాహుల్ (సి)జాకిర్ హసన్ (బి)మెహిదీ హసన్ 16, జడేజా (బ్యాటింగ్) 86, అశ్విన్ (బ్యాటింగ్) 102, అదనం 28. (80 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 339 పరుగులు.

**వికెట్ల పతనం:** 1/14, 2/28, 3/34, 4/96, 5/144, 6/144

బౌలింగ్: తస్కిన్ అహ్మద్ 15-1-47-0, హసన్ మహ్మద్ 18-4-48-4, నహిద్ రాణా 17-2-80-1, మెహిదీ హసన్ 21-2-77-1, షకీబ్ 8-0-50-0, మోమినుల్ 1-0-4-0

## కదిలే రైలులో నుంచి పడి
# డ్రైవర్‌కు తీవ్రగాయాలు



**మదనపల్లె క్రైమ్ - సూర్యవాస్తవం :** కదులుతున్న రైల్లో నుంచి పడి లారీ డ్రైవర్ తీవ్ర గాయపడినట్లు కదిరి రైల్వే ఎస్సై రహీం తెలిపారు. తమిళనాడు రాష్ట్రం, సేలంకు చెందిన లారీ డ్రైవర్ సుబ్రమణి (54), కదిరి ధర్మవరం మధ్యలో ఉన్న కంపెనీలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో స్వగ్రామానికి వెళ్లిన డ్రైవర్ విధులకు హాజరయ్యేందుకు తిరిగి గురువారం ట్రైన్ లో కదిరికి వెళుతుండగా, మార్గమధ్యంలోని మదనపల్లె మండలం, సీటీఎం గ్రామం, ఆంజనేయ స్వామి గుడివద్ద రైలులో నుంచి ప్రమాదవశాత్తు జారీకిందపడి కాళ్లు,చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. 108సూరి క్షతగాత్రున్ని చికిత్స కోసం వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. ఘటన సమాచారం అందుకున్న కదిరి రైల్వే ఎస్సై రహీం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గురుమోహన్ రక్తదానం



**మైదుకూరు - సూర్య వాస్తవం:** మైదుకూరు మునిసిపాలిటీ బాలాజీ నగర్ కు చెందిన చొక్కం పద్మావతి (57)అనే మహిళ ఇటీవల నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో ప్రొద్దుటూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలోచేరింది. వైద్యులు పరీక్షించి రక్తం తక్కువగా వుందని అత్యవసరంగా రక్తం ఎక్కించాలని చెప్పారు. పద్మావతి కుమారుడు చొక్కం నరసింహులు ఎపాజిటివ్ రక్తం కోసం సహాయ సేవాసంస్థ చైర్మన్ కోటయ్యగారి గురు మోహన్‌కు విషయం చెప్పగా ఆయన వెంటనే స్పందించి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి మధ్యాహ్నం రెండు గంటలకు రక్తదానం చేసారు. రోగి బంధువులు గురు మోహన్‌ను అభినందించారు.

## ఆలయాలలో రికార్డులను
# పకడ్బందీగా నిర్వహించాలి..

**- దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్...**



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం :** ఆలయాలలో రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ తెలిపారు. గురువారం మండలంలోని చిప్పిలి గ్రామంలో వెలసిన అయ్యప్ప దేవస్థానంలో పూజాకార్యక్రమంలో పాల్గొని అనంతరం గత సంవత్సరం నుంచి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సీజన్ అయ్యప్ప మాలలు భక్తులు పట్ల పూజారి ఎలా నేర్చుకోవాలి, సూచించిన సలహాలు ఇచ్చారు. అనంతరం మడికయల శివాలయంలో కూడా రికార్డులు తనిఖీ చేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. దేవస్థానాలకి వచ్చే భక్తులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా అన్నిఏర్పాట్లు చేసి ఉంచాలని, ప్రతి ఒకటి రికార్డ్ జమ రికార్డు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఈఓ రమణ మాట్లా డుతూ ప్రతినిత్యం ఆలయాల్లో పరిశుభ్రంగా ఉంచాలని, డస్ట్ బిన్లు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కార్తీక్, ఆనంద నాయుడు, హేమంత్, నాగరాజు, కేశవ, నాగార్జున పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రకారం
## స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు..

**- కమిషనర్ పి. నరసింహ ప్రసాద్**




**చిత్తూరు- సూర్యా వాస్తవం :** నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛతాహీ సేవా -2024 కార్యక్రమాలను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం చేపట్టాలని నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. స్వచ్ఛతాహీ సేవా -2024 కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం మిట్టూరులోని ఆలయం వద్ద శుభ్రతా పనులు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్థానికులతో "స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేయించి.. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యకర జీవనాన్ని సాగించవచ్చన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పడేయయకుండా పారిశుద్ధ్య కార్మి కులకు అందించాలన్నారు. స్వచ్ఛతాహీ సేవ -2024 కార్యక్రమాల్లో భాగంగా.. గురువారం నగరంలోని అన్ని ప్రార్థనా స్థలాలు, ఆలయాల వద్ద ప్రత్యేక శు భ్రత కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఒకరికి జీవితఖైదు...
# ఏడుగురికి 7 సంవత్సరాల జైలు శిక్ష

**- 4వ సెషన్స్ జడ్జి కోర్టు సంచలన తీర్పు**




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:**

భారీగా డబ్బు కాజేసి... ఒకర్ని కిడ్నాప్ చేసి ఆపై హత్య చేసిన కేసులో అనంతపురం 4వ సెషన్స్ జడ్జి కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఒకరికి జీవితఖైదు... ఏడుగురికి చెరో 7 సంవత్సరాల జైలు శిక్ష. 8 మంది నిందితులకు చెరో రూ. 5 వేలు జరిమానా విధించారు. అప్పటి దర్యాప్తు అధికారి, పి.పి మరియు సకాలంలో నిందితులను హాజరు పరిచి శిక్షలు పడేందుకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

**జీవిత ఖైదు, 7 సంవత్సరాల జైలు శిక్షలు పడిన నిందితులు వీరే ...**

- బసిరెడ్డి రమేష్ రెడ్డి ... ఇతనికి జీవిత ఖైదు
- కె. సూర్యనారాయణ రెడ్డి ... ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ 5 వేలు జరిమానా
- ఎల్. సుదర్శన్ రెడ్డి... ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ 5 వేలు జరిమానా
- ఆర్. లక్ష్మి ...ఈమెకి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ 5 వేలు జరిమానా
- ఎం. నాగరాజు ....ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ 5 వేలు జరిమానా
- ఏం. చంద్రాయుడు... ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ 5 వేలు జరిమానా
- సి. హరినాథరెడ్డి...ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ 5 వేలు జరిమానా
- ప్యాపిలి మురళి... ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ 5 వేలు జరిమానా

వీరందరిదీ తెలికి, మామిళ్ళవారి పల్లి, తుట్రపల్లి, అనంతపురం టౌన్, రామాపురం, నాగలూరు, మామిళ్ళపల్లి, సూర్యదేవర నగర్ ప్రాంతాలు/ గ్రామాలకు చెందిన వారు

**కేసు వివరాలు :** అనంతపురం నగరం నీరుగంటి వీధికి చెందిన ఫిర్యాది భాగ్యలక్ష్మి తమ్ముడైన విజయ్ మోహన్ లు సొంత పనిమీద 12.09.2015 వ తేదీన పామిడి పట్టణానికి వెళ్లారు. ఈ 8 మంది నిందితులు మూకుమ్మడిగా అక్క, తమ్ముడులను కిడ్నాప్ చేసి బెదిరించి వారి వారి బ్యాంకు అకౌంట్లో ఉన్న రూ. 47 లక్షల రూపాయలు బ్యాంకు నుండి విత్ డ్రా చేయించారు. ఈ విషయం ఎక్కడ బయట పడుతుందనే ఉద్దేశంతో ఫిర్యాదు తమ్ముడు విజయ్ మోహన్ ను 25.12.2015 వ తేదీన గొంతు నులిమి చంపి,నీటి కాలువలో పడసినట్లు భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు 31.12.2015 వ తేదీన అప్పటి పామిడి సి.ఐ ఆర్ రవి శంకర్ రెడ్డి కేసు క్రైం నంబర్ .196/2015 యు/ఎస్. 346 365,384,302,201 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం... 4త్ మహిళా జడ్జ్ అనంతపురంలో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో గౌరవ జడ్జి శోభారాణి గారు13 మంది సాక్షులను విచారించి నేరం రుజువు అయి నందున గురువారం నాడు నిందితులకు పైవిధంగా శిక్షలు వేస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసును పీపీ సృజన ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పామిడి సి.ఐ, కోర్టు మానిటరింగ్ సిస్టం సి.ఐ ఆర్ ప్రతాప్ రెడ్డి పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్సై .శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుళ్లు సౌ రెడ్డి, లక్ష్మీనారాయణలు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతుకృషి చేశారు. అప్పటి దర్యాప్తు అధికారి ఆర్ రవిశంకర్ రెడ్డి సహా పి.పి, పోలీసు అధికారులు, కోర్టు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# హోంగార్డుల పనితీరు 'భేష్'..

**- మదనపల్లెలో హోంగార్డుల పరేడ్‌ను తనిఖీ చేసిన కమాండెంట్ ఎం.మహేష్ కుమార్...**



**మదనపల్లె క్రైమ్ - సూర్యవాస్తవం :** మదనపల్లె డిఎస్పి కార్యాలయంలోని పెరేడ్స్ మైదానంలో గురువారం హోంగార్డుల పరేడ్‌ను రాయలసీమ రీజనల్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ తనిఖీ చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డిఎస్పీ కొండయ్య నాయుడు సూచనలతో స్థానిక డిఎస్పీ కార్యాలయంలో హోంగార్డ్స్ పెరేడ్ జరిగింది. ఈ పెరేడ్‌కు హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్ కుమార్ హాజరై హోంగార్డ్స్ పరేడ్ తనిఖీ చేసి మాట్లాడుతూ.. హోంగార్డ్స్ పోలీస్ శాఖతో పాటు పలు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్నారని, పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ ఉన్నతాధికారుల ప్రశంశలు అందుకుంటున్నారన్నారు. విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని. ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే సబ్ డివిజన్‌హోంగార్డు ఇంచార్జులకు గాని, లేదా రిజర్వ్ ఇన్స్పెక్టర్ కు గానీ, తీవ్రమైన సమస్య ఎదురైనప్పుడు. ఆర్ఐ ద్వారా ఉన్నతాది, కారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, సమస్యను సకాలంలో గుర్తించి వైద్య చికిత్స తీసుకోవాలని ఆయన సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలన్నారు.హోంగార్డ్స్ సంక్షేమానికి చేపట్టిన



చర్యలను వివరించారు. హెూంగార్డ్స్ కొన్ని సమస్యలను కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ కు విన్నవించగా..ఉన్నతాధికారల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ బి. చిన్నికృష్ణ, హోంగార్డుల రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటాచలపతి, మదనపల్లి సబ్ డివిజన్ హోంగార్డుల ఇంఛార్జి హెడ్ కానిస్టేబుల్ రమేష్, హోంగార్డులు పాల్గొన్నారు..

## స్వచ్ఛత హీ సేవలో
# అందరూ భాగస్వాములు కావాలి

**- మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల పిలుపు...**



**మదనపల్లె క్రైమ్ - సూర్యవాస్తవం :** స్వచ్ఛత హీ సేవలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ -2024లో భాగంగా గురువారం అధికారులు,సిబ్బంది చేత స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రమీల మాట్లాడుతూ 2017వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.అప్పటినుండి ప్రతి ఏడాది ఏదో ఒక నినాదంతో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా తొలిరోజు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మానవహారం ర్యాలీ నిర్వహించడం జరిగిందని, రెండవ రోజు జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మి ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించడం, నేడు ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా సఫారీ కర్మవాలాలకు ఫస్ట్ ఎయిడ్ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.కావున అన్ని శాఖల అధికారులు స్వచ్ఛత హీ సేవలో పాల్గొని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ,ఆర్ఓ, ఆర్ఐ, ఎస్ఐ, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బిటెక్ ఫలితాలలో ఎస్సార్ఐటీ విద్యార్థుల ప్రతిభ

**ప్రొద్దుటూరు– సూర్య వాస్తవం:** జేఎన్టీయఏ అనంతపురం జూలై 2024 లో నిర్వహించిన బిటెక్ థర్డ్ ఇయర్ సెకండ్ సెమిస్టర్ ఫలితాలలో మండలంలోని లింగాపురంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్సిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కకళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ ఫలితాలలో సివిల్ విభాగానికి చెందిన పవన్ కుమార్ రెడ్డి 87.22, వసంత 85.22, చంద్రిక 82.20, ఈఈఈ విభాగంలో గురు సుప్రియ 89.56, నిఖిత 89.44, సుమంత్ 89.22 ఈసిఈ విభాగంలో సునీత 87.00, ప్రవీణ 86.67, గాయత్రీ 87.11, సిఎస్ఈ విభాగంలో మహేశ్వరి 84.78, షేక్ మహమ్మద్ సాహిల్ 84.00, సాయి శైలజ 83.67 శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమం, ద్వీతీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురువారం కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, హెచ్ఓడీలు, ఆధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి అభినందించారు.

## వెంకటయ్య యాదవ్ మృతి బాధాకరం

### - కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పిన రెడ్యం సోదరులు





**మైదుకూరు– సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ అసిస్టెంట్ గవర్న మెంట్ మాజీ ప్లీడర్ గెట్టి బోయిన బాల వెంకటయ్య తండ్రి గెట్టిబోయిన (ఉదయగిరి ) పెద్ద వెంకటయ్య మృతి కి వైసీపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ ఛైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైసీపీ నేత, కేసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ రెడ్యం చంద్ర శేఖర్ రెడ్డిలు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. పెద్ద వెంకటయ్య యాదవ్ అనారోగ్యంతో గురువారం కొత్తపేటలోని వారి స్వగృహంలో మృతి చెందారు. గురు వారం సాయంత్రం రెడ్యం సోదరులు కొత్తపేటలోని వారి స్వగృహంలో వెంకటయ్య యాదవ్ మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. వెంకటయ్య కుమారుడు అసిస్టెంట్ గవర్నమెంట్ మాజీ ప్లీడర్ గెట్టిబోయిన బాల వెంకటయ్య యాదవ్, ఆయన సతీమణి మాజీ సర్పంచ్ శ్రీమతి గెట్టిబోయిన నాగమ్మ కుటుంబ సభ్య లను రెడ్యం సోదరులు పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు. గెట్టిబోయిన (ఉదయగిరి) కుటుంబాన్ని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యం స్థైర్యము మనో నిబ్బరం ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజీపీ జ్వాలా నరసింహ శర్మ, అడ్వకేట్ పెద్దిరెడ్డి నారాయణ రెడ్డి, వైసిపీ మండల లీడర్ పుల్లల చెరువు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "స్వచ్ఛత హి సేవ" ర్యాలీ

**వీరబల్లి – సూర్యవాస్తవం:**
ప్రభుత్వ జూనియర్ కళాశాల లో "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్–1, ఎన్ఎస్ఎస్ యూనిట్– 2,200 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేసుకుంటూ వీరబల్లి బస్టాండ్ వరకు వెళ్లి మానవహారంగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పచ్చదనం, పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ అజమతుల్లా తెలియజేశారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీ రఘురామయ్య మాట్లాడుతూ కళాశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అలాంటప్పుడు ఆరోగ్యం కాపాడుకోవచ్చని తెలియజేశారు. అనంతరం మరో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి నివసించే ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాంటప్పుడు ప్రజల ఆరోగ్యం కాపాడవచ్చని తెలియజేశారు. ర్యాలీ అనంతరం కళాశాలకు చేరుకొని ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. తర్వాత కళాశాల తరగతి గదులు, పరిసరాలు శుభ్రం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామసుందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, వేణుగోపాల్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### - మండల అభివృద్ధి అధికారి ఏ.ఆర్ కుమార్



**శాంతిపురం – సూర్య వాస్తవం:**
మండల పరిధిలోని రాళ్లబూదుగూరు పంచాయితీలో పని చేస్తున్న రాతి పని కార్మికులతో మండల అభివృద్ధి అధికారి ఏ. ఆర్.కుమార్ గురువారం సమావేశమయ్యారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కార్మికుల కోసం అమలు చేస్తున్న విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన కల్పిస్తూ కులవృత్తుల వారిగా ఉచిత పనిముట్లు అందˊచేయ నున్నట్లు ఆయన వారికి తెలిపారు. 5 శాతం వడ్డీతో మొదటి విడతగా 1లక్ష వరకు, రెండవ విడత కింద 2 లక్షల వరకు రుణం పొందవచ్చని చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కళాకారులు చేతివృత్తుల వారికి ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. తొలుత ఈ సాంప్రదాయ వృత్తులైన వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పని చేసేవారు, చెప్పులు కుట్టేవారికి, తాపీ పని, బుట్టలు, చాపలు, తాళ్లు అల్లేవారు, బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు కుట్టే వారు,చేపల వలలు, సుత్తి పనిముట్లు ,తాళాలు తయారు చేసేవారు ఈ పథకానికి అర్హులని తెలిపారు.ఈ పథకంలో సంపూర్ణ స్థాయిలో మెలకువలు, సాంకేతిక పరికరాలతో నైపుణ్యం పొందిన వారికి చిత్తూరులో శిక్షణతో పాటు దినసరి వేతనం కూడా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.అలాగే ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు,రేషన్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్బుక్ జిరాక్సును అందజేసి ఈసేవ /మీసేవ, గ్రామ/వార్డు సచివాలయాలలో నమోదు చేసుకోవాలని కోరారు. టిడిపి నేత నవ్యశ్రీ కుమార్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు లక్షాధికారి కావాలనే ఉద్దేశంతో మన మండలంలో కార్మికులు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, ప్రతికార్మికుడు ఇతరులపై ఆధార పడకుండా ఉచితంగా 15 వేల రూపాయలు విలువగల కిట్లు వారికి అందించడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ.ఆర్.కుమార్, పంచాయతీ కార్యదర్శి వనిత, గ్రామ సర్పంచ్ లక్ష్మీ మురుగేష్, నేతలు జయరాజ్, ఆర్.జి మణి, నవ్యశ్రీ కుమార్, బసవరాజ్, శివన్న, వాజిద్, మురళి, సుల్తాన్, రామన్న, పురుషోత్తం, కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో మేడ విజయ శేఖర్ రెడ్డి

### - అన్నమయ్య డ్యాం వరద బాధితులను పలకరించిన సబ్ కలెక్టర్
### - గత ప్రభుత్వం వైసీపీ పాలనలో న్యాయం జరగని వరద బాధితులు



**నందలూరు – సూర్య వాస్తవం:** పాటూరు గ్రామపంచాయతీ సచివాలయం నందు గురువారం రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి స్థానిక అన్నమయ్య డ్యాం వరద బాధితులను పలకరించి గతంలో జరిగిన అవరోధాలు గురించి నేరుగా ప్రజల వద్దకే వచ్చి ప్రజల నుండి వారికి జరిగిన నష్టాన్ని రాత మూలకంగా స్వీకరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి నందలూరు మండలంలో అన్నమయ్య డ్యాం వరద బాధితులను అందరిని అన్యాయం జరిగిన వారికి గత ప్రభుత్వంలో ఏ ఒక్కరి కూడా తగు న్యాయం జరగలేదని లేపాకు నందలూరు పాటూరు గ్రామ ప్రజలను మమేకం చేసి సబ్ కలెక్టర్ వారి దృష్టికి తీసుకువెళ్లి వారికి తగు న్యాయం జరిగేటట్లు చేసి నా రుఈ గవర్నమెంట్ ప్రజల మన్నన పొందేటట్లు ఆయన ప్రజా సేవలో చొచ్చుకొని ప్రజలు మన్ననలు పొందుటలో ఏమాత్రం సందేహం లేదు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు తెలుగుదేశం పార్టీలో ఎంత గొప్ప సదవకాశం వస్తుందని జీవితంలో మేము ఎప్పుడు అనుకోలేదని ప్రజలు మేడా విజయ్ శేఖర్ రెడ్డి ఎదుట కన్నీరు మున్నీరై పార్టీని కొనియాడారు అందుకు పార్టీ మీకు ఎప్పుడు అడదండలతో ఉంటుందని ఆయన జరిగిన అన్యాయాన్ని జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు తగు న్యాయం జరిగేటట్లు ప్రజలకు భరోసా ఇచ్చినారు .ఈ కార్యక్రమంలో లేబర్ సర్పంచి నరసయ్య, నాగిరెడ్డిపల్లి సర్పంచి జంబు సూర్యనారాయణ ,పాటూరి సర్పంచి మోహన్ రెడ్డి, తదితరులు వారి సచివాలయం అర్జీలతో కిక్కిరిసిన జనానికి మంచిమనో భావనతో వాళ్ళ అర్జీలు స్వీకరించి వాళ్లకు తగు న్యాయం జరిగే టట్లు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తున్నట్లు వారు వివరించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులైన మస్తాన్ నయా. హిమగిరి యాదవ్. జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పార్టీని ప్రభుత్వాన్ని బలోపేతం చేసేదానికి ప్రజలలో అవగాహన కల్పించి ఉన్నారు.

## ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి

### - మామిడి జామ చెట్లు ఎండినపోయిన వైనం



**రైల్వే కోడూరు– సూర్యవాస్తవం:**
రైల్వే కోడూరు మండలంలో అనంత రాజుపేట పంచాయతీలో, స్థానిక ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి కొన్ని వందల మామిడి, జామ చెట్లు నాటుకొని దెబ్బతిన్న నారాయణ రాజుపోడు రైతులు, వారికి సకాలంలో నీటికి టెక్నికల్ అసిస్టెంట్ బిల్లులు పెట్టని ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనంగా జామ మామిడి పూర్తిస్థాయిలో ఎండి పోయినవి. 2024 సెప్టెంబర్ 11,12 న జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో భాగంగా అనేక రకాల లోపాలు ఉన్నాయని, మామిడి, జామ చెట్లు చనిపోవడానికి ప్రధాన కారణానికి టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ కారణమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఫీల్డ్ అసిస్టెంట్ సొంత వారికి పుల్లంపేట మండలంలో ఉన్నవారికి, భార్యకు 070222 నెంబర్పై జాబు కార్డు, భర్తకు 070093 నెంబర్ పై వేర్వేరుగా జాబు కార్డులు ఉండటంతో ఉపాధి హామీ సిబ్బందిపై ఏపీ డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి సామాజిక తనిఖీల్లో ఏపిడి రవికుమార్కు ప్రమాదం శాత్తు కాలిపోయినాయిని పచ్చి ఆబద్దాలతో ఉపాధి హామీ సిబ్బంది నమ్మ బలికారు. మండలంలో లేని వారికి, కువైట్లో ఉన్న వారికి, రామాలమ్మ గుడి నుంచి రామయ్య పాలెం వ్యవసాయ పొలాల వరకు బిల్లులు చేసి ఉన్నారు. వాటికి సంబం ధించిన పూర్తిస్థాయిలో వివరాలు నరికే శివరామయ్య సేకరించారు. ఉపాధి పనులు చేయని వారికి కూడా బిల్లులు చేసి ఉన్నారని అన్నారు. దీనిపై సెప్టెంబర్ 11, 12 న అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్కు, 24 సెప్టెంబర్ 19వ తారీఖున స్థానిక ఎం పిడిఓ జాషువాకు ఆర్జీ మూలకంగా నారాయణరాజుపోడుకి చెందిన వ్యవసాయ రైతులు నరికే శివరామయ్య గ్రామ రైతులు 12వ తేదీ ఏఫిడి రవికుమార్కు ఎంపిడిఓకు పిర్యాదు చేశారు. ఎంపిడిఓ స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## బిజెపి మిత్రపక్షాలు అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన





**రాయచోటి – సూర్య వాస్తవం:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి, శివసేన పార్టీలు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని అన్నమయ్య డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పై బిజెపి మిత్రపక్షమైన శివసేన పార్టీ షిండే వర్గానికి చెందిన సంజయ్, గైక్వాడ్ మరియు ఇతర బిజెపి నేతలు చేసిన దిగజారుడు వ్యాఖ్యాలను ఖండిస్తూ పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఆదేశాల మేరకు, డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా మహిళా అధ్యక్షురాలు గోశాల దేవి, రాష్ట్ర నాయకులు కదిరిగాళ్ల శాంతయ్య, ఖాదర్ ఖాన్, అమీర్ భాష, నాగముని రెడ్డి, చాన్ బాషా, మహ్మద్ రఫీ, రియాజ్, రమేష్, సాదిక్ లతో కలసిఆయన నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అమీర్ మాట్లాడుతూ పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసినా మోడీ, అమిత్ షాలు ఏమీ పట్టించుకోక పోవడం కడుశోచనీయమన్నారు. బిజెపి దాని మిత్రపక్షాల తాటాకు చప్పుళ్ళతో రాహుల్ గాంధీ అదరడు, బెదరడు అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకుడు విశ్వనాథ నాయక్ పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా ఎస్పీకి బిజెపి, శివసేన నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోని వారిపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఫిర్యాదు చేశారు.

### 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల

## ఎకానమీగా ఏపీ అభివృద్ధే లక్ష్యం




(మొదటిపేజీ తరువాయి)

తలసరి ఆదాయంతో కూడిన 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈవిజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నట్టు సిఎస్ పేర్కొన్నారు. ఎపి 974 కి.మీల పొడవుగల సుముద్రతీర ప్రాంతాన్ని కలిగి ఉందని ప్రస్తుతం ఉన్న పోర్టులతో పాటు కొత్తగా మూలపేట, గంగవరం, రామాయపట్నం,కృష్ణపట్నం పోర్టులు అందుబాటులోకి రానున్నాయని సిఎస్ చెప్పారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు కూడా తీరప్రాంత జిల్లాల్లో ఏర్పాటవుతున్నాయని ఎగుమతి,దిగుమతులకు పెద్దఎత్తున అవకాశాలు కలుగ నున్నాయని చెప్పారు. వ్యవసాయంతో పాటు ఆక్వా రంగం కూడా పెద్దఎత్తున అభివృద్ధి చెందుతోందని కావున బ్లూ ఓషన్ ఎకానమీని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఐదేళ్ళ కాలానికి జిల్లా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని అన్నారు.అదే విధంగా ప్రభుత్వ ప్రాధాన్యాలైన జీరో పేదరికం,ఈజ్ ఆఫ్ లివింగ్,సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి,డెమోగ్రాఫిక్ మేనేజిమెంట్,డేటా సెంటర్,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు వంటి గ్రోత్ ఇంజన్లు వంటి జిల్లాలో ప్రాముఖ్యత కలిగిన ఉదాహరణకు అరకు కాఫీ వంటి జిల్లా ప్రాముఖ్యం కలిగిన అంశాలను దృష్టిలో ఉంచుకుని ఐదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు.అదే విధంగా జిల్లా ప్రణాళిక ఆధారంగా చేసుకుని మండల స్థాయిలో ఐదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికలను సిద్దం చేయాలని చెప్పారు.

ముఖ్యంగా గ్లోబల్ హై వ్యాల్యూ అగ్రీ అండ్ ప్రోసెసింగ్ పవర్ హౌస్,పరిశ్రమ ఆధారిత నైపుణ్య పెంపుదల విద్య,తూర్పు తీరంలో లాజిస్టిక్స్ కేంద్రంగా ఎదగడం,పారిశ్రామిక మరియు పునరుత్పాదకాలకు కేంద్రంగా ఎపిని తీర్చిదిద్దడం వంటి అంశాల ప్రాధన్యతతో స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించనున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు.అలాగే అత్యున్నత నాణ్యత,నెక్ట్ జనరేషన్ స్వర్వీసెస్ హబ్ గాను,ప్రధాన పర్యాటక కేంద్రంగాను,వృద్ధి కేంద్రాలుగా మహా నగరాలు,సాంకేతికతతో కూడిన అందుబాటులో ఉండే వైద్యం,గౌరవ ప్రదమైన సురక్షిత,ఉత్పాదక జీవితం,వాతావరణం,మొదట ప్రాధాన్యతగా అభివృద్ధి విధానం,సుస్థిర ప్రభుత్వం,డిజిటల్ సుపరిపాలన,స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్ధిక వ్యవస్థ,ఆర్ధిక విధానంతో కూడిన రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించేందుకు ప్రజల నుండి సూచనలు,సలహాలు,స్పందనను తీసుకోవడం జరుగుతుందని సిఎస్ పేర్కొన్నారు.

స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలు వివిధ స్టేక్ హెూల్డర్ల నుండి సూచనలు,సహాలు,అభిప్రాయాలు,స్పందనను తెల్సుకునేందుకు క్యూఆర్ కోడ్ తో కూడిన ముసాయిదా డాక్యుమెంట్ ను ఈనెల 21 నుండి అక్టోబరు 5వరకు ఐటి విభాగం ద్వారా ప్రభుత్వ వెబ్ సైట్లో ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు.అనంతరం అక్టోబరు 5లోపు వివిధ వర్గాల నుండి అనగా లీడ్ డిస్ట్రిక్ మేనేజర్లు,ఇండస్ట్రియల్ చాంబర్ అసోసియేషన్లు,రైతులు సంఘాలు,ఆక్వా సంఘాలు తదితరుల నుండి ఫీడ్ బ్యాక్ ను తీసుకుంటామని సిఎస్ తెలిపారు.

అదే విధంగా ఈనెల 21 నుండి అక్టోబరు 5లోగా స్వర్ణాంధ్ర ఏ 2047పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మండల,మున్సిపల్,గ్రామ పంచాయితీ స్థాయిల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరుగుతుందని సిఎస్ వెల్లడించారు.అలాగే జిల్లా కలక్టర్ల స్థాయిలో రైతులు,ప్రముఖ వ్యక్తులు,వివిధ చాంబర్ల,ఇతర సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాన్నారు.అంతేగాక జిల్లా స్థాయిలో ఎంపి, ఎంఎల్ఏ,ఎంఎల్సి తదితర ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలక్టర్లను సిఎస్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర ఏ 2047పై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల 21 నుండి అక్టోబరు 5వ తేదీల మధ్య వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిణీ విద్యార్థులకు వ్యాస రచన, వ్యకృత్వ తదితర పోటీలను నిర్వహించాలని జిల్లా కలక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు.

స్వర్ణాంధ్ర ఏ 2047లో భాగంగా ఈనెల 30 నాటికి మండల ప్రణాళికలను సిద్దం చేయాల్సి ఉందని,అక్టోబరు 15 నాటికి జిల్లా విజన్ ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉందని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.తదుపరి అక్టోబరు 16-20 మధ్య స్వర్ణాంధ్ర ఏ 2047 ముసాయిదా ప్రణాళికను నీతి ఆయోగ్ ఖరారు చేశాక అక్టోబరు చివరి వారంలో స్వర్ణాంధ్ర ఏ 2047 ముసాయిదాపై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు ప్రెంజెంటేషన్ చేసి వారిచ్చే సూచనలు,సలహాలను పరిగణలోకి తీసుకున్నాక అక్టోబరు 28న స్వర్ణాంధ్ర ఏ 2047 డాక్యుమెంట్ ను ఖరారు చేసి నవంబరు 1వ తేదీన స్వర్ణాంధ్ర ఏ 2047ను లాంచనంగా ఆవిష్కరించడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు.

స్వర్ణాంధ్ర ఏ 2047 పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామ వార్డు సచివాలయాలు,పిఆర్ అండ్ ఆర్డీ,ఎంఏయుడి,పోలీస్,రెవెన్యూ,విద్యా శాఖల పరిధిలోని వారి మొబైల్ ఫోన్లకు వాట్స ప్ సందేశాలు పంపాలని సిఎస్ ఆదేశించారు.అలాగే ప్రణాళిక, సమాచార శాఖల ద్వారా పోస్టర్లు,హెూర్డింగ్లు,వీడియో డాక్యుమెంట్ల ప్రదర్శనతో పాటు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు.

అంతకు ముందు రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రణాళిక ఉద్దేశ్యాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు.విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్,ఉన్నత విద్యాశాఖ,ఐటిశాఖ కార్యదర్శి సౌరవ గౌర్ స్వర్ణాంధ్ర ఏ 2047 కు ఆయా శాఖల పరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు.పలువురు జిల్లా కలక్టర్లు వీడియో సమావేశంలో మాట్లాడుతూ వారి జిల్లాల్లో ప్రాధాన్యత ప్రముఖ్యత కలిగిన అంశాల ఆధారంగా ఐదేళ్ళ జిల్లా కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.

ఇంకా ఈసమావేశంలో ఎంఎయుడి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్,సిడిఎంఏ హరినారాయణ,పంచాయితీరాజ్ శాఖ కమీషనర్ కృష్ణ తేజ,మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి,ఆశాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి,ప్రణాళికాశాఖ జెఎస్ అనంత శంకర్ తదితర అధికారులు,వర్చువల్ గా వివిధ శాఖల కార్యదర్శులు,శాఖాధిపతులు పాల్గొన్నారు.



## ప్రతి ఎకరాకి..చెరువుకి నీరివ్వాలి

- ప్రజలకు జవాబుదారీగా, బాధ్యతగా అధికారులు పనిచేయాలి
- క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. కెనాల్ చుట్టూ తిరగాలి.. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం
- తాము ఖచ్చితంగా ప్రజల కోసమే పని చేస్తాం.. ఎలాంటి మొహమాటానికి తావు లేదు
- రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్





**అనంతపురం బ్యూరో (సూర్య వాస్తవం) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా జిల్లాలో అవకాశం ఉన్న ప్రతి ఎకరాకి, ప్రతి చెరువుకు నీరు ఇవ్వాలని, ఇందుకోసం అధికారులు బాధ్యతగా, జవాబుదారీతనంతో పనిచేయాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు.అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో గురువారం సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఐఏబి చైర్ పర్సన్ మరియు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలని, హెచ్.ఎల్.సి కెనాల్ చుట్టూ తిరగాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమన్నారు. నీరు అందుబాటులో ఉండి ఇవ్వకపోతే ఎలా అని, క్షేత్రస్థాయి పరిశీలనలో ఎక్కడ విఫలం అవుతున్నామనేది చూసుకోవాలని, ఉదయం, సాయంత్రం అధికారులు అంతా కాలవలపై తిరగాలన్నారు. క్షేత్రస్థాయిలో జేఈలు 100 శాతం, డిఈలు 50 శాతం, ఈఈలు 25 శాతం, ఎస్ఈలు 10 శాతం క్షేత్రస్థాయిలో అధికారులంతా పర్యటించి పరిశీలన చేయాలని, హెచ్.ఎల్.సి అధికారులతోపాటు మైనర్ ఇరిగేషన్, ఇతర శాఖల అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలన్నారు. తాడిపత్రి, సింగనమల నియోజకవర్గాలలో చివరి ఆయకట్టు వరకు నీరు ఇచ్చేలా చూడాలన్నారు. కాలవల వెంట ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలన చేయాలని, గతాన్ని చూస్తూ ఉండకుండా తాత్కాలిక పద్ధతిలో షెడ్యూల్ ప్రకారం ఆయకట్టులోని ప్రతి ఎకరాకి నీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలవల పరిధిలో ప్రతి కిలోమీటర్ కు ఒక అధికారిని నియమించాలని, ఇందుకోసం అన్ని శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని, క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఎటువంటి సమస్య వచ్చినా సంబంధిత అధికారే బాధ్యత వహించాలన్నారు. సింగనమల నియోజకవర్గంలోని మధ్య పెన్నార్ దక్షిణ కాలువ (ఎం.పీ.ఎస్.సి) పరిధిలో రెండు రోజులపాటు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఈనెల 23వ తేదీన కాలువకు నీరు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. తమ ప్రభుత్వం అందరి ప్రభుత్వమని, ఇందులో ఉద్యోగులు ప్రధాన భాగమని, ఉద్యోగులకు ప్రజల పట్ల నిర్లక్ష్యం ఉండరాదని, అధికారులంతా ఒక గ్రూపు గా ఉండాలని, ఏ ఎమ్మెల్యేల నుంచి ఫోన్ వచ్చినా వెంటనే స్పందించాలని, వెంటనే సమస్యలను పరిష్కరించాలన్నారు. తాము ఖచ్చితంగా ప్రజల కోసమే పని చేస్తామని, ఇందులో ఎలాంటి మొహమాటానికి తావు లేదన్నారు. జిల్లాకు వచ్చే నీటి వాటాని మరింత పెంచుకునేందుకు చూడాలని, అదనంగా ఏ రూపంలో నీటిని తెచ్చుకోవచ్చో అధికారులు ఆలోచన చేయాలన్నారు. పాఠశాల విద్యార్థుల నుంచి ప్రజల వరకు అందరికీ నీటి ప్రాధాన్యత తెలపాలని, ఇందుకోసం అధికారులు కృషి చేయాలన్నారు.జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా ఉన్నాయని, వాటి పరిశీలనకు ఈనెల 22వ తేదీన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రానున్నారన్నారు. అదే రోజు ముందుగా కర్నూల్ జిల్లాలో నీటి ప్రాజెక్టులను పరిశీలించి అనంతరం అనంతపురం జిల్లాలో పర్యటిస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల కింద జిల్లాకు లబ్ధి చేకూర్చేందుకు సంబంధించి రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ బాధ్యత తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వాల పథకాల ద్వారా జిల్లాకు లబ్ధి చేకూర్చేందుకు కృషి చేయాలన్నారు. హెచ్.ఎల్.ఎం.సి ఆధునీకరణ పనులకు సంబంధించి జీవో నం.365 తేదీ 8.7.2020లో రద్దుపరిచిన జీవో ఐదు సంవత్సరాల వరకు తిరిగి పనులు చేపట్టరాదనే క్లాజ్ ను తీసివేసి పనులు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామన్నారు. తుంగభద్ర డ్యామ్ గేటు ప్రాంతం ఏ పరిస్థితుల్లో కొట్టుకుపోయిందో అనే దానిపై ఒక కమిటీని వేసి క్షుణ్ణంగా నిజనిర్ధారణ చేసి ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా తీర్మానాలు చేయడం జరిగింది. తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోవడానికి బాధ్యులు ఎవరు అనేది తెలపాలని, తప్పెక్కడ జరిగింది అనేది పరిశీలించాలని, ఇది మళ్ళీ జరగకూడదన్నారు. డ్యామ్ గేటు కొట్టుకుపోయిన సమయంలో సకాలంలో మాకు నమ్మకం ఇచ్చి ప్రతి చుక్కని కాపాడాలని చెప్పి, ఆ దిశగా చర్యలు తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే డ్యామ్ గేటు ఏర్పాటులో కృషిచేసిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి, రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాలు చేస్తున్నామన్నారు. తుంగభద్ర డ్యామ్ గేటు తయారు చేయడంలో భాగస్వామమైన జేఎస్డబ్ల్యు స్టీల్, హిందుస్థాన్, నారాయణ ఇంజనీర్ సంస్థలకు కూడా ధన్యవాదాలు తెలిపారు.సాగునీటి సలహా మండలి సమావేశంలో ఈ ఏడాది హెచ్.ఎల్.సి కెనాల్ కు కేటాయించిన 26.368 టీఎంసీల నీటిలో మొదటి ప్రాధాన్యతగా 10 టీఎంసీల త్రాగునీటి అవసరాలకు కేటాయించడం జరిగింది. మిగిలిన 16.368 టీఎంసీల నీటిని సాగునీటి అవసరాలకు కేటాయించడం జరిగింది. తుంగభద్ర జలాశయానికి 22.7.2024న నీటిని విడుదల చేయగా, పెన్నా అహెూబిలం సమతుల జలాశయం (పీఏబీఆర్)కు 28.07.2024న నీటిని విడుదల చేయగా, మధ్య పెన్నార్ జలాశయం (ఎంపిఆర్)కు 30.07.24న నీటి విడుదల చేయగా, హై లెవెల్ మెయిన్ కెనల్ (హెచ్.ఎల్.ఎం.సి)కి, గుంతకల్లు ఉపకాలవ (జిబిసి)కి 10.08.2024న నీటి విడుదల చేశారు. మధ్య పెన్నార్ ఉత్తర కాలువ (ఎం.పీ.ఎస్.సి)కి 01.10.2024వ తేదీన, మధ్య పెన్నార్ దక్షిణ కాలువ (ఎం.పీ.ఎస్.సి)కి 23.09.2024వ తేదీన, తాడిపత్రి ఉప కాలువ (టి.బి.సి)కి 01.11.2024న చిత్రావతి సమతుల జలాశయం (సీ.బీ.ఆర్)కి 01.11.2024వ తేదీన, పీఏబీఆర్ కుడి కాలువకి 01.12.2024వ తేదీన నీటిని విడుదల చేసేందుకు ప్రతిపాదించి ఆమోదించడం జరిగింది.ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ కె.నాగరాజ, కన్వీనర్ మరియు హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఎస్ఈ దేశేనాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డీవోలు వసంత బాబు, రాణి సుస్మిత, శ్రీనివాసులు రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శిరీష, ఆయా శాఖల ఈఈలు, డిఈలు, అధికారులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన విద్యార్థి



**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** పత్తికొండ మండల పరిధిలోని దూదెకొండ గ్రామం ఎం పీ పీ ఎస్ స్కూల్లో చదువుతున్న సౌమ్య సన్ ఆఫ్ తలారి కృష్ణ అనే విద్యార్థిని అదే పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నది అక్కడ స్కూల్ పరిసరాలలో ఎక్కువ చెత్త చదరం ఉండటం వలన ఆ విద్యార్థికి పాము కాటు వేసింది. అక్కడి ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని తల్లిదండ్రులు పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డోంగ్రి అల్తాఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్ మండల విద్యాశాఖ అధికారి రమేష్ ని ప్రభుత్వ ఆసుపత్రికి విలంబించి మాట్లాడుతూ స్కూల్ ఆవరణలో చెత్తాచెదారం మూలకంపలు రాళ్లు ఉండడం వలన పాములు వచ్చే అవకాశం ఉందని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోవడం హెడ్మాస్టర్ భాస్కర్ నిర్లక్ష్యం అని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోవడం వలన విద్యార్థులకు పాములు తేళ్లు కాటుకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని తక్షణమే విద్యాశాఖ అధికారులు స్కూల్లో ఉన్నటువంటి ముళ్ళకంపలను చెట్లను కొండలను అక్కడి నుండి తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులను కాపాడాలని తెలియజేయడం జరిగింది విషయం తెలుసుకున్న పత్తికొండ ఏఐఎస్ఎఫ్ బృందం అక్కడికి వెళ్లి విద్యార్థిని వారి తల్లిదండ్రులను ధైర్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శివ సహాయ కార్యదర్శి రమేష్ మహబూబ్ బాషా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పాజిటివ్ టాక్‌లో ఎన్డీయే సర్కార్

**విజయవాడ-సూర్య వాస్తవం**



ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. టీడీపీ, జనసేన, బీజేపీ కాంబినేషన్ సూపర్ హిట్ అయింది. ఎన్డీఏ ఏపీలో అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయింది. అయితే ఈ సందర్భంగా ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. అయితే ఇది అతి తక్కువ సమయం. కేవలం వంద రోజుల సమయంలో మ్యాజిక్ లు చేయడానికి చంద్రబాబు ఏమీ మెజీషియన్ కాదు. హామీలు అమలు చేయలేదంటే అందుకు బలమైన కారణం కూడా లేకపోలేదు. వరసగా విడతల వారీగా చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కొంత సమయం పట్టే అవకాశముంది. అప్పుడే పెదవి విరుపులు, విమర్శలు చేయడం కూడా ఎన్డీఏ ప్రభుత్వంపై చేయడం సరికాదన్న అభిప్రాయం కూడా ఎక్కువ శాతం మంది ప్రజల్లో వ్యక్తమవుతుంది.

ఈ ఏడాది జూన్ 12వ తేదీన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించారు. తర్వాత వెనువెంటనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తెలిసి కంగుతిన్నా వచ్చిన మొదటి నెల వృద్ధులకు ఏడువేల రూపాయలు, తర్వాత నెల నుంచి నెలకు నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నారు. దివ్యాంగులకు ఆరువేలు ఇస్తున్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అదే రోజున పింఛను చెల్లించడం పక్కాగా చేస్తున్నారు. దీంతో పాటు యువత కోసం చెప్పిన విధంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులకు మెగా డీఎస్సీకి కూడా షెడ్యూల్ విడుదల చేశారు. ఇక పేదోడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వందకు పైగా అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేశారు. దీంతో పాటు విజయవాడ వరదలు వచ్చిన సమయంలో పదకొండు రోజుల పాటు బస్సులోనే మకాం వేసి సహాయక చర్యలను పర్యవేక్షించారువరదల సమయంలో అధికార యంత్రాంగాన్ని నిరంతరం అప్రమత్తం చేస్తూ వారికి ఆహారం, మంచినీరు, పాలు, నిత్యావసరాలు వంటివి అందచేయడంలో అత్యాధునిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. అంతేకాదు పూర్తిగా మిగిలి పోయిన ఇంటికి ఇరవై ఐదు వేలు, ఫస్ట్ ఫ్లోర్ కు పది వేలు, నీట మునిగిన ఇళ్లకు పది వేలు, మోటారు బైక్‌లకు మూడు వేలు, ఆటోలకు పది వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.

వరదల వల్ల నష్టపోయిన రైతులకు భారీ సాయాన్ని ప్రకటించి పెద్దమనసును చాటు కున్నారు. గతంలో వరద బాధితులకు ఏ ప్రభుత్వమూ ఇంతటి స్థాయిలో సాయాన్ని ప్రకటించలేదు. ఇక అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కూడా రద్దు చేశారు. సంక్షేమ కార్యక్రమాల విషయంలో కొంత నెమ్మదించినా అభివృద్ధి విషయంలో మాత్రం ఆయన స్పీడ్ 1995 తరహాలో ఉందన్న ప్రశంసలు అందుకున్నారు. మూడుసార్లు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి పెద్దయెత్తున నిధులు తేవడంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారనే చెప్పాలి. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన నిధులను తేవడంలో విజయవంతమయ్యారు. తన హస్తిన పర్యటనలను చంద్రబాబు చక్కగా వినియోగించుకున్నారు. ప్రధాని మోదీతో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర కేంద్ర మంత్రులను నిధుల మంజూరుకు ఒప్పించి ఏపీ ప్రజలను మెప్పించగలిగారు. అయితే విమర్శలు చేసే వారికి మాత్రం కొదవలేదు. కానీ వారిని పెద్దగా పట్టించుకోకుండా ఒకవైపు మంత్రులను, మరొకవైపు అధికారులను సమన్వయం చేసుకుంటూ ఆయన పాలన కొనసాగించారు. తన అనుభవాన్ని అంతా రంగరించి మరీ చంద్రబాబు నాయుడు ఏపీని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించేందుకు శ్రమిస్తున్నారు. ఆయనకు అందరూ తోడ్పడితే త్వరలోనే ఏపీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా

## - వృద్ధురాలు మృతి
## -ఐదుగురికి తీవ్ర గాయాలు





**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** పత్తికొండలోని కొండగిరిలోని రైతు కూలీలు కూలి కొరకు కొత్తపల్లి గ్రామానికి ఆటోలో పోతుండగా అటువైపు నుంచి బైకులు తప్పించ బోయి ఆటో అదుపు తప్పింది. ఆటోలోని వ్యవసాయ కూలీ జి లక్ష్మి 65 సంవత్సరాలు మృతి చెందింది. అలాగే ఆటోలో ప్రయాణిస్తున్న తోటి వ్యవసాయ కూలీలకు కొంతమంది కాళ్లు చేతులు నడుమును విరిగి అత్యవసర చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం అయినది. ఇందులో ఆటో నడుపుతున్న డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి, అతనికి పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసిన అనంతరం కర్నూలుకు తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న కుటుంబ సభ్యుల రోదన వర్ణనాతీత్వం. ఈ సంఘటన గురించి తెలుసుకున్న క్రేడిసిసి మాజీ వైస్ చైర్మన్ ఎస్ రామచంద్ర రెడ్డి వారిని పరామర్శించి ధైర్యం కల్పించారు. ఇదే విషయం పైన ఈ బ్రిడ్జి తరువాత మీద మలుపు ఉందని దీని సరి చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో కూడా అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, వార్డు మెంబర్స్ కోయ సుంకన్న, క్షతగాత్రుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పత్తికొండ సీఐ జయన్నను కలిసిన ముస్లిం కమిటీ సభ్యులు



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** పత్తికొండలోని పాత పేట ముస్లిం కమిటీ సభ్యులు పట్టణ సీఐ జయన్న గారిని మర్యాదపూర్వకంగా కలిసి మిలాద్ ఉన్న నబి పండుగను ప్రశాంతంగా జరిపినందుకు శాలువా కప్పి పూలదండతో సన్మానించడం జరిగింది. ఇందులో పత్తికొండ పాతపేటలోని కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# పౌష్టికాహార మహోత్సవాలలో ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** పోషణ మహెూత్సవాలలో భాగంగా గురువారం పత్తికొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందు గర్భవతులకు , బాలింతలకు , పౌష్టికాహారం పై పోషణ మహెూత్సవాలు ప్రోగ్రాం కు ముఖ్య అతిథిగా పత్తికొండ శాసన సభ్యుడు కేఈ శ్యాంకుమార్, మరియు ఆర్డీవో రామలక్ష్మి హాజరయ్యారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుచూ గర్భవతులకు , బాలింతలకు పౌష్టికాహారం అందించాలి ముఖ్యంగా మన ఐసిడిఎస్ నుండి పౌష్టికాహారం పంపిణీ అందిస్తున్నాము. కావున గర్భవతులు , బాలింతలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు ఆర్డిఓ మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక వేడుకలు గర్భవతులకు 3 నెలలలో నూతనగర్భవతి వేడుక చేసి పౌష్టికాహారం పై మంచి విలువైన సమాచారం అందిస్తారు మరియు 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేసి 6 నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారం మొదలు పెడతారు అని తెలిపియున్నారు . ఈ కార్యక్రమం లో సీడీపీఓ లలిత, సూపర్ వైజర్ సౌబాగ్య లక్ష్మి, అంబిక,త్రివేణి, సుమిత్రమ్మ ,మరియు ఆఫీస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# 20 నుంచి పైడితల్లి ఉత్సవాలు

**విజయనగరం-సూర్య వాస్తవం**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు, విజయనగరం ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవం సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 30 వరకు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 30న ఉదయం 8 గంటల నుంచి దీక్షల విరమణ ఉంటుంది. దేవస్థానం ఛైర్మన్, ప్రభుత్వ పెద్దలు, జిల్లా అధికారులు, భక్తుల సలహాలు, సూచనలతో ఉత్సవాలు నిర్వహిస్తారు. రాష్ట్ర పండగగా ప్రకటించినందున అమ్మవారికి టీటీడీ, ప్రభుత్వం పట్టువస్త్రాలు సమర్పిస్తాయి. సెప్టెంబర్ 20న ఉదయం 8 గంటలకు చదురుగుడి వద్ద పందిరి రాట, మండల దీక్షతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. ఉదయం 11 గంటలకు వనం గుడి వద్ద ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. అక్టోబర్ 10న అర్ధమండల దీక్షలు ప్రారంభం అవుతాయి. అక్టోబర్ 14న తొలేళ్ల ఉత్సవం, అక్టోబర్ 15న సిరిమానోత్సవం, అక్టోబర్ 22న తెప్పోత్సవం, అక్టోబర్ 27న కలశజ్యోతుల ఊరేగింపు, అక్టోబర్ 29న ఉయ్యాల కంబాల ఉత్సవం, అక్టోబర్ 30న వనంగుడిలో చండీహోం, పూర్ణాహుతి, దీక్ష విరణమతో ఉత్సవం ముగియనుంది.

ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి తెప్పోత్సవం అక్టోబర్ 22న సాయంత్రం విజయనగరం పట్టణంలోని పెద్ద చెరువులో మంగళ వాయిద్యాల నడుమ, సంప్రదాయ బద్ధంగా కన్నుల పండువగా నిర్వహిస్తారు. పైడిమాంబ తాను వెలసిన స్థలంలో పెద్ద చెరువులో హంస వాహనంలో ముమ్మారు విహరిస్తారు. ఈ అపూర్వ దృశ్యాన్ని చూసి భక్తులు పులకిస్తారు. నిర్ణీత ముహూర్తంలో పైడితల్లి ఆలయం నుంచి అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక పల్లికిలో తిరువీధోత్సవం నిర్వహించి, పెద్ద చెరువు పడమటి భాగానికి చేర్చుతారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన హంసవాహన పడవపై తెప్పోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు సుమారు ఆరు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. పట్టణంలో 11 ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు. అలాగే ఈ ఉత్సవాలకు రెండు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. సుమారు రెండు కోట్లు ఖర్చు చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

పైడితల్లి (పైడిమాంబ) ఉత్తరాంధ్ర ప్రజల దైవం, పూసపాటి రాజుల ఇలవేల్పు. అమ్మవారి దేవాలయం విజయనగరం పట్టణంలోని మూడు లాంతర్లు కూడలి వద్ద నిర్మించారు. అమ్మవారి ఉత్సవాలు 1758లో ప్రారంభమై 250 ఏళ్లగా నిరాటంకంగా కొనసాగుతున్నాయి. 1757లో విజయదశమి వెళ్లిన మంగళవారం నాడు విజయనగరం పెద్ద చెరువులోంచి అమ్మవారి విగ్రహాన్ని పతివాడ అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తి పైకి తీశారు. ఆయనే అమ్మవారికి తొలి పూజారి అయ్యాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ కుటుంబానికి చెందిన వారే వంశపారంపర్యంగా పూజారులుగా ఉంటున్నారు. ప్రస్తుత పూజారి బంటుపల్లి బైరాగి నాయుడు ఆరో తరం వారు. ఈ పూజారే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహించి భక్తుల్ని ఆశీర్వదిస్తారు. అందువల్ల పైడితల్లి అమ్మవారి పండగా విజయదశమి (దసరా) అయిన తరువాత వచ్చిన మొదటి మంగళవారం నాడు జరుగుతుంది. సోమ, మంగళ, బుధవారాల్లో ఈ పండగ ఉంటుంది. మంగళవారం సిరిమానోత్సవం ఉంటుంది.

సిరిమానుకు ముందు బెస్తవారి వల, పాలధార, తెల్ల ఏనుగు, అంజలి రథం ఉంటాయి. సిరిమాను 33 మూరలు ఉంటుంది. చారిత్రాత్మకంగా పైడితల్లి అమ్మ పెద్ద విజయరామరాజు చెల్లెలు. పసిప్రాయం నుంచి ఆధ్యాత్మిక భావాలతో దేవీ ఉపాసన చేసేది. అన్న పొరుగు రాజ్యమైన బొబ్బిలిపై యుద్ధ సన్నహాలు చేయడం, ఆమెను కలత పెట్టింది. బ్రిటీష్ కుట్రకు లొంగిపోయిన విజయరామరాజు చెల్లెలి యుద్ధ నివారణ ప్రయత్నాల్ని లెక్క చేయలేదు. 1757లో బొబ్బిలిపై యుద్ధం ప్రకటించాడు. వెలమ వీరులు తమ పౌరుష ప్రతాపాల్ని ఫణంగా పెట్టి విజయమో వీర స్వర్గమో అన్నట్లు పోరాడారు. కానీ విజయం విజయరామరాజునే వరించింది. ఆ రోజు రాత్రి దేవి కలలో కనిపించి అన్న ప్రాణాలకు వచ్చే ప్రమాదాన్ని ముందే హెచ్చరించింది. ఉపవాసదీక్షలో ఉన్న ఆమె పతివాడ అప్పలనాయుడు, మరికొందరు అనుచరుల్ని వెంటబెట్టుకుని బొబ్బిలి బయలుదేరింది. కొద్ది దూరం వెళ్లగానే ఆమె అపస్మారక స్థితిలోకి జారుకుంది. తన ప్రతిమ పెద్ద చెరువు పశ్చిమ భాగంలో లభిస్తుందని, దాన్ని ప్రతిష్ఠించి నిత్యం పూజలు, ఉత్సవాలు చేయాలని చెప్పి ఆమె దేవిలో ఐక్యం అయిపోయింది.

## రాహుల్ గాంధీపై
# అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

### అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ





**అనంతపురం (సూర్య వాస్తవం):** లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బిజెపి మిత్రపక్షమైన శివసేన పార్టీ వర్గం శాసనసభ్యులు సంజయ్ గైక్వాడ్, బిజెపి నేతలు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నాడు నగరంలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి అనంతపురం అదనపు ఎస్పీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..... రాహుల్ గాంధీ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి లీడర్ మంత్రి అయినా రవినీతి సింగ్ బిట్టు శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ రాహుల్ గాంధీ నాలుక కోస్తే 11 లక్షలు ఇస్తామని బహిరంగ ప్రకటన చేస్తే ఎన్డీఏ కూటమి ప్రతిపక్ష హెూదాలో ఉన్న రాహుల్ గాంధీ పైన దాడి చేస్తుంటే ఇండియా కూటిం లో ఉన్న పార్టీలు నోరు మెదక పోవడం శోచనీయమన్నారు. ప్రధానమంత్రి మోడీ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపినవినీత్ సింగ్ ను శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వార్డును వెంటనే వారి మీద చర్యలు తీసుకోవాలని, హుందాతనం నిలుపుకోవాలని ఐ ఎన్ సి పార్టీ అనంతపురం డివిజన్ తరపున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరిపి జిల్లా ఎస్పీకి కంప్లైంటు డిసిసి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులను పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి ఫిర్యాదు చేశారు . చర్యలు తీసుకోకపోతే రేపటి నుండి పెద్ద ఎత్తున సభలు నిరసన కార్యక్రమం జరపతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ దాదా గాంధీ, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే సాయి కుమార్, శంకర్ యాదవ్, చరణ్ యాదవ్, హిమాం, కొండారెడ్డి, శివప్రసాద్, మురళి, శీనా ,నాగరాజు, నిశాంత్ రెడ్డి, మంజునాథ్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )